ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 14, జులై 2024 8 పేజీలు



2 లో..

# పండుటాకులపై.. కక్ష సాధింపు!

నాడు అర్హులు... నేడు అనర్హులా.!!

# కార్పొరేట్లు.. కోట్లు గడిస్తూ..

## ట్రాఫిక్ నిబంధనలు హుష్‌కాకి

## ప్రారంభోత్సవాలకు ఖాకీల భద్రత

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

కార్పొరేట్ సంస్థల అత్యుత్సాహం... మంది మార్బాలం... పోలీసుల సైరన్ మోతతో... నేతలు విచ్చేయడం... సామాన్య ప్రజానికానికి అత్యంత ఇబ్బందికరంగా తయారైంది. ఖమ్మంలో ఈ అంతులేని ఆర్బాటాలకు రోడ్లపై ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. ప్రధానంగా శనివారం ఉదయం ఖమ్మం వైరా రోడ్డులో జోస్ అలుక్కాస్ అనే కార్పొరేట్ గోల్డ్ షోరూమ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఈ పరిస్థితి నెలకొంది. ఈ షోరూమ్ ప్రారంభోత్సవానికి సినీ నటి సంయుక్త మీనన్‌తో పాటు,





2వ పేజీలో...

# డిప్లమో వర్సెస్ బిటెక్ ?



ఆర్అండ్‌బి ఇంజనీర్ల మధ్య

ప్రమోషన్ చిచ్చు

ఓ క్యాడర్ మంత్రులనే

మభ్యపెడుతున్నదా

సిబ్బంది లేని బైఫెరికేషన్ వ్యర్థమేనా

సిఎం టేబుల్‌పై ముఖ్యమైన ఫైల్

ప్రస్తుతానికి పెండింగ్‌లో పడిందా

8 లో..


















# కార్పొరేట్లు - కోట్లు గడిస్తూ

(మొదటి పేజీ తరువాయి..)

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆహ్వానించారు. సినియా యాక్టర్ వచ్చిందని ప్రచారం కావడంతో ప్రధాన నగరమైన వైరా రోడ్డు ట్రాఫిక్ పూర్తిగా స్థంబించిపోయింది. రెండు గంటల పాటు షోరూమ్ నిర్వహాకులు ఏర్పాటు చేసిన హంగు ఆర్భాటాలకు తిలకించేందుకు వేలాది మంది జనం తరలివచ్చి రోడ్లను స్థంభింపచేశారు. మరీ ఈ ప్రైవేట్ సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమానికి భద్రత కోసమని పోలీస్ బందోబస్తు సైతం ఏర్పాటు చేశారు. సుమారు రెండు గంటల పాటు సాగించిన ఈ షోరూమ్ హిరోయిన్ సందడితో నగరంలో ట్రాఫిక్ స్థంబించిపోయింది. రోగులను తీసుకెళ్లే అంబులెన్స్‌లు సైతం ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అదే సమయంలో ఉద్యోగస్తులు కార్యాలయాలకు వెళ్లే సమయం, బ్యాంకులు, ఇతర వ్యాపార సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు తెరుచుకొనే సమయం కావడం, వాటితో పాటు కాలేజీల సమయం కూడా అదే కావడంతో రోడ్లన్ని కిక్కిరిసిపోయాయి. సమయానికి విధులకు వెళ్ల వలసిన వారు కూడా వెళ్లలేకపోయారు. ఎక్కడ వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఒక ప్రైవేట్ సంస్థ వ్యాపారార్జన కోసం కనీసం ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆటోలో ప్రయాణించే సామాన్యులు, టూవీలర్లపై వెళ్లేవారు, కార్లలో ప్రయాణించేవారు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయి ఎటు వెళ్లే మార్గం లేక నానా అవస్థలుపడ్డారు. అది ఒక ప్రైవేట్ సంస్థ



దానికి పోలీస్ భద్రత ఏర్పాటుచేయడం పట్ల సామాన్యులు సైతం తీవ్ర స్థాయిలో విమర్శలు జిల్లా అధికార యంత్రాంగంపై వెల్లు వెత్తారు. ప్రధానంగా జిల్లా కేంద్రం కావడం కార్పొరేట్లు అవతరించడంతో రాష్ట్రంతో పాటు , దేశంలో ఉన్న పలు కార్పొరేట్ సంస్థలు వ్యాపార సామ్రాజ్యాన్ని ఖమ్మంలో ఏర్పాటు చేస్తున్నారు.

**- ట్రాఫిక్ నిబందనలు ఉల్లంఘించిన కార్పొరేట్ -**

ప్రధానంగా ఖమ్మంలో కార్పొరేట్ సంస్థలు ఏర్పాటు చేసుకున్న షోరూమ్‌ల ప్రారంభోత్సవ సందర్భంలో పేరున్న హిరోయిన్లను, అగ్ర నేతలను పిలవడంతో ట్రాఫిక్ నిబంధనలు మాత్రం గాలికి వదిలేస్తున్నారు. జిల్లా కేంద్రమైన ఖమ్మంలో వైరా రోడ్డులో జోయలుకాస్, ఖజానా జ్యూయలరీ, మలబార్ జ్యూయలరి, ఇలా అనేక పలు కార్పొరేట్ విద్యా సంస్థలు కూడా ఉన్నాయి. బైపాస్‌రోడ్డులో చెన్నైషాపింగ్‌మాల్, సౌత్ ఇండియా షాపింగ్‌మాల్, విశాల్‌మార్ట్, వైన్స్ షాపులు, బార్లు కిక్కిరిస్తున్నాయి. అలాగే కస్బాబజార్‌లోని జివిమాల్, కెఎల్ఎం, కళానికేతన్, అండాల్ సిల్క్‌లతో పాటు వివిధ రకాల వ్యాపార సముదాయలు ఉన్నాయి. మాములు సమయాల్లో సైతం షోరూమ్‌ల నిర్వహకులు వాహనాల నిలుపుదల కోసం పార్కింగ్ సెంటర్లను ఏర్పాటు చేయకపోవడంతో రహదారులన్నీ ప్రదాన రద్దిగా తయారైయాయి. అదే విధంగా డిమార్ట్ షోరూం ఏరియా నిత్యం కష్టమర్లతో రద్దీగా ఉంటుంది. అక్కడే సాయిరాం సినిమా ధియేటర్ ఉండటం వల్ల ట్రాఫిక్ విపరీతంగా ఉంటుంది. జిల్లాకు ప్రధాన వ్యాపార కేంద్రమైన గాంధీచౌక్ కేంద్రం కూడా ఉండటంతో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా తయారైంది. దీనికి తోడు ఆయా షోరూమ్‌లు తగ్గింపు ధరలతో మజూరి చార్జీ తగ్గిస్తామనడం ఒక వస్తువు కొంటే ఇంకో వస్తువు ఇవ్వడంతో జనం ఎగబడుతున్నారు. కార్పొరేట్ వ్యాపార సంస్థలు జిల్లాకు ఎంతో అవసరం కానీ వ్యాపార లాభాపేక్షే తప్ప కనీస నిబంధనలు పాటించకపోవడం వల్ల ట్రాఫిక్ వ్యవస్థ నిర్మానుషమై పోతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రమైన ఖమ్మంలో నాలుగున్నర లక్షల జనాభా, 60 డివిజన్లతో ముడిపడి ఉంది. జిల్లా నలుమూలల నుంచి 21 మండలాల గ్రామీణ ప్రాంత ప్రజానీకం ఉండటం, పక్కనే ఉన్న మధిర,సత్తుపల్లి, వైరా, మూడు పట్టణ ప్రాంతాలకు చెందిన ప్రజానీకం కూడా నిత్యవసర సరుకులు వివిధ రకాల వస్తువుల కొనుగోళ్లకు ఖమ్మంమే రావాల్సి వస్తుంది. దీంతో ఖమ్మం పట్టణం రద్దీతో జనమయమై పోతున్నాయి.

**ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి:**

ట్రాఫిక్ నిబంధనలను వ్యాపార సంస్థలు తుంగలో తొక్కేయడంతో ఈ పరిస్థితి దాపురించించిదని ప్రజానీకం వాపోతున్నారు. జిల్లా అధికార యంత్రాంగం జోక్యం చేసుకొని ఈ పరస్థితి చక్క దిద్ది ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

# పండుటాకులపై కక్ష సాధింపు...?

**నాడు అర్హులు... నేడు అనర్హులా.!!**

**ఆసరా పెన్షన్లు తిరిగి ఇచ్చేయండి...**

**అంటూ సర్కార్ నోటీసులు**

**ఒక్కసారిగా అవాక్కైన లబ్ధిదారులు**

**ఏం జరుగుతుందో తెలియక**

**అయోమయంలో వృద్దులు**

**పెన్షన్ రికవరీ ఖచ్చితంగా**

**చేస్తామంటూ నోటీసులు**

**కొత్తగూడెం మున్సిపాలిటీలో**

**42 మంది గుర్తింపు**

**కొత్తగూడెం, జూలై 13 - ప్రభాతవార్త:**

"ఒంట్లో సత్తువ ఉన్నంత వరకు కష్టపడి... కొడుకులు బిడ్డలను సాది... వారిని ఓ ఇంటోళ్లని చేసినంక... తమను పెంచిపోషించిన తల్లిదండ్రులు భారమవడంతో నిరాదరణకు గురవుతున్న పండుటాకులకు ప్రభుత్వం ఆసరా పేరుతో అండగా నిలిచింది. పెన్షన్ అందించి వారు గౌరవంగా బ్రతికేలా గత ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచింది. అయితే గత ప్రభుత్వం పండుటాకులకు కూడు పెడితే... ఈ ప్రభుత్వం నోటికాడి కూడును లాక్కుంటుందని వృద్దులు ఆవేదన చెందుతున్నారు..." గత ప్రభుత్వంలో మేమంతా అర్హులై పింఛన్లు పొందుతుంటే... ఈ ప్రభుత్వంలో మేం ఎలా అనర్హులమవుతాయని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఒక్కసారిగా పెన్షన్ రికవరీ అని ప్రకటించడంతో పండుటాకులు అందరూ అవాక్కయ్యారు. అసలు ఏం జరుగుతుందో తెలియని అయోమయంలో పడ్డారు. అది కూడా వారం రోజుల్లోనే చెల్లించాలని చెప్పడంతో పదేళ్లలో తాము ఎంత తీసుకున్నారో అవన్నీ ఇచ్చేమంటే మేం ఎలా చెల్లించాలంటే మనోవేదన చెందుతున్నారు. పండుటాకులపై కక్షిసాదింపు చర్యలకు ఎందుకు పాల్పడుతుందని, పింఛన్లు రికవరీ చేస్తేనే కానీ ప్రభుత్వ పథకాలకు డబ్బులు సరిపోవా అంటే ఆరోపిస్తున్నారు. కొడుకులు, బిడ్డల ఆదరణ కోల్పోయిన పండుటాకులు తమకు పెన్షన్ వస్తుందిలే అనే ధైర్యంతో ఉన్న వారు ఇప్పుడు పెన్షన్ రికవరీ చేస్తే మా పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు.

**- పండుటాకులపై కక్షసాధింపు...?**

కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడిందన్న చందంగా... కొత్తగా అనేక పథకాలు ఇస్తామని, ఉన్న సంక్షేమ పథకాలకు వచ్చే డబ్బును పెంచుతామని దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న లబ్ధిదారుల నుంచి సొమ్ముని వెనక్కు రాబట్టే వింత చేష్టలు మొదలుపెట్టింది. పండు ముసలోళ్లకు ఇచ్చిన పెన్షన్ పైసలు తిరిగి రికవరీ చేయాలనుకోవడం దుర్మారనగమైన చర్య. కొత్తగూడెం మున్సిపాలిటీలో 42 మందికి నోటీసులు ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వంలో వృద్దులు, ఒంటరి మహిళలు, వితంతులు, చేనేత, కల్లుగీత, బీడీ కార్మికులకు రూ.2,016, దివ్యాంగులకు రూ.4,116 ఆర్థిక సాయం అందించేవారు. మాయమాటలతో గద్దెఎక్కిన రేవంత్‌రెడ్డి ఏవో సాంకేతిక కారణాలు చూపిస్తూ వేలాది మంది ఆసరా పెన్షన్ లబ్ధిదారుల నుంచి డబ్బులను ప్రభుత్వానికి వెనక్కి పంపమని నోటీసులు ఇవ్వడం సరికాదని పింఛన్ లబ్ధిదారులు వాపోతున్నారు. అనేక రకాల వ్యాధులతో బాధపడుతూ... చివరి జీవితపు అంచున ఉన్న వృద్దులు నుంచి కేసీఆర్ సర్కార్ ఇచ్చిన ఆసరా పెన్షన్ సొమ్మును తిరిగి లాక్కోవడానికి ప్రయత్నించడం విడ్డూరంగా ఉందని పలువురు చెప్తున్నారు.

**- వారం రోజుల్లోనే ఇంత డబ్బు ఎలా కట్టాలి: దాసరి మల్లమ్మ, వృద్దురాలు, కొత్తగూడెం**



పెన్షన్ రికవరీలో భాగంగా మున్సిపాలిటీలో నివాసం ఉంటున్న దాసరి మల్లమ్మకు మున్సిపల్ అధికారులు నోటీసులు అందించారు. తన కూతురు దాసరి రాజేశ్వరి దంతుకూరులో ఏఎన్ఎంగా చేస్తూ మరణించారు. డిపెండెంట్‌గా ఉన్న తల్లి దాసరి మల్లమ్మకు ఫ్యామిలీ పెన్షన్ కింద రూ.20 వేలు వస్తుంది. అయితే ఆన్‌లైన్‌లో మ్యాపింగ్‌లో వివరాలు కలిసినందున ప్రభుత్వం ఆమె ఓపీసీ పెన్షన్ నిలుపుదల చేసింది. అయితే వృద్దాప్య పించన్ కింద ఇప్పటి వరకు 1,72,928 తీసుకున్నారు. ఈ మొత్త్వాన్ని ఏడు రోజుల్లో చెల్లించాలి. ఈ నగదును ఏడు రోజుల్లో నేను ఎలా చెల్లిస్తానని ఆమె లబోదిబోమంటున్నారు.

**- పింఛన్ రికవరీ దుర్మార్గపు చర్య : మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ**



పండు ముసలోళ్లను డబ్బులు తిరిగి ఇవ్వాలని నోటీసులు ఇవ్వడం దుర్మార్గపు చర్య. కేసీఆర్ ఇచ్చిన పింఛన్ పైసలు రేవంత్ రెడ్డి లాక్కుంటున్నాడు. నాడు అర్హులుగా గుర్తించిన అధికారులకు నేడు అనర్హులు ఎలా అయ్యారని ప్రశ్నించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ మొత్తం 42 మందికి ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలి. మాయమాటలతో గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వం ఏవో సాంకేతిక కారణాలు చూపిస్తూ వేలాది మంది ఆసరా పెన్షన్ లబ్ధిదారుల నుంచి డబ్బులు ప్రభుత్వానికి వెనక్కి పంపాలని నోటీసులు ఇస్తోంది. ఇది సరికాదు. వెంటనే పేదల మీద ఇంటువంటి దుర్మార్గపు చర్యలను నిలిపివేయాలి. ఏడు రోజుల్లో తీసుకున్న పింఛన్ మొత్తం చెల్లించకపోతే ప్రభుత్వం నుంచి పొందుతున్న అన్ని రకాల పెన్షన్లను నిలుపుదల చేస్తామని చెప్పడం సరికాదు.

**- ఆన్‌లైన్‌లో చూసి స్థానికులను గుర్తించి నోటీసులు ఇచ్చాం : శేషాంజన్‌స్వామి, మున్సిపల్ కమిషనర్**



పెన్షన్ రికవరీ గురించి ఆన్‌లైన్‌లో చూశాం. కొత్త గూడెం మున్సిపాలిటీలో ఏమైనా ఉన్నాయా అని పరిశీలించగా 42 మందిని గుర్తించాం. వెంటనే వారికి ప్రభుత్వం నుంచి వచ్చిన నోటీసులను అందజేయడం జరిగింది. ఇది మా సొంతంగా మేము ఏమీ ఇవ్వలేదు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వారు ఏ విధంగా తెలియజేస్తే వాటిని నోటీసుల్లో పొందుపర్చి సదరు వ్యక్తులకు వాటిని అందించడం జరిగింది.



# గంజాయి మత్తు పదార్థాలను కనిపెట్టడానికి

# పోలీస్ జాగిలాలతో తనిఖీలు

**- జిల్లా కేంద్రంలోని ప్రధాన సెంటర్లలో విస్తృత తనిఖీలు చేసిన పోలీసులు**

**కొత్తగూడెం క్రైం, జూలై 13 - ప్రభాతవార్త:**



జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు గంజాయి లాంటి మత్తు పదార్థాలను కనిపెట్టడానికి పోలీస్ జాగిలాలతో తనిఖీలు నిర్వహించారు. శనివారం జిల్లా వ్యాప్తంగా బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, వ్యాపార సముదాయాల్లో నిత్యం పోలీసు జాగితాలతో జిల్లా పోలీసులు తనిఖీ చేపడుతున్నారు. నిషేదిత గంజాయి అక్రమ రవాణాను నిరోధించడానికి నార్కోటిక్ విభాగంలో ప్రత్యేక శిక్షన పొందిన రెండు పోలీస్ జాగిలాలతో జిల్లా వ్యాప్తుంగా ఈ తనిఖీలు జరుగుతున్నాయి. జిల్లా డాగ్ స్క్వాడ్‌లోని పోలీస్ జాగిలాలైన రీనా, గ్రేసీలు నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణను పొందడం జరిగింది. గంజాయి, ఇతర మత్తు పదార్థాలను కనిపెట్టడంలో ఈ రెండు జాగిలాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని ఎస్పీ తెలిపారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తూ అక్రమార్జనే ధ్యేయంగా నిషేదిత గంజాయిని రవాణా చేసే వ్యక్తులను పట్టుకోవడానికి వాహన తనిఖీలుచేపట్టడంతో పాటు పోలీస్ జాగిలాల సహాయంతో కూడా వారిని పట్టుకోవడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా నిషేదిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు కానీ, విక్రయిస్తున్నట్లు కానీ సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలంకు అటానమస్ హోదా

**-ఉత్తర్వుల జారీ చేసిన యుజిసీ**

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:



ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం మరో ఘనత సాధించినదని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జాన్ మిల్టన్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. వివరాలకు వెళితే ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 2024-25 నుండి 2028-29 విద్యాసంవత్సరాలకు గాను యుజిసి అటానమస్ స్టేటస్‌ను కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఏజెన్సీ ప్రాంతంలో గత 44 సంవత్సరాలుగా ఎందరో విద్యార్థులను ఉన్నత స్థితికి చేరుస్తూ ఉన్నత విద్యను కల్పిస్తూ ఉంది. ఇప్పటివరకు అనేక మంది విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి ఈ కళాశాల పేరును దశ దిశల వ్యాప్తి చేశారు. అయితే ఈ అటానమస్ స్టేటస్‌తో కళాశాలలోనే పాఠ్యప్రణాళికలు తయారు చేసుకోవడం, పరీక్షలకు సంబంధించిన ప్రశ్న పత్రాలు తయారీ, మూల్యానంకనం చేయడం లాంటివి కళాశాలలోనే నిర్ణయాలు తీసుకోవటం, కొత్త కోర్సులు ప్రవేశ పెట్టడం మొదలగునవి చేసుకోవడానికి అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు. స్వయం ప్రతిపత్తి రావడం పట్ల కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి.భద్రయ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్, అల్మీనీ అధ్యక్షులు డాక్టర్ వి.కామేశ్వరరావు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.వీరన్న, టెక్నికల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్యాం ప్రసాద్, బీకాం ఇంచార్జ డాక్టర్ ఎస్.నరేందర్ రెడ్డి, స్వయం ప్రతిపత్తి కమిటీ ఇంచార్జ్ డాక్టర్ వి.రాగసుమ, సీపీడిసి సెక్రెటరీ డాక్టర్ భూశి రెడ్డి శంకర్ రెడ్డి, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం(అల్మని) ప్రధాన కార్యదర్శి తోటమళ్ళ బాలయోగి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## రమణీయంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం శనివారం రమణీయంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళ వాయిద్యా లు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# గిరిజనుల అభివృద్ధి కోసమే గిరిజనాభివృద్ధి సంస్థలు ఏర్పాటు

**-సమస్యల పరిష్కారం కొరకే ఎస్సీ, ఎస్టీ కమిటీలను ఏర్పాటు చేసిన ప్రధాని మోడీ**

**-మౌళిక సౌకర్యాలు కల్పించడంలో ఐటీడీఏ అధికారులు శ్రద్ధ చూపాలి**

**-జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్**



భద్రాచలం ప్రభాతవార్త:

మారుమూల ప్రాంత ఆదివాసీ గిరిజనుల సంక్షేమానికి, గిరిజన పిల్లల విద్యాభివృద్ధి కోసం, గిరిజన కుటుంబాల వైద్యం పరంగా అలాగే గిరిజన రైతుల సమస్యలు పరిష్కరించడానికి సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలు స్థాపించబడ్డాయని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. శనివారం ఐటీడీఏ సమావేశం మందిరంలో వివిధ ఆదివాసీ గిరిజన నాయకులు, అధికారులతో ఎప్పటినుంచో పేరుకుపోయిన సమస్యలు అనగా భూ సమస్యలు, వ్యక్తిగత



సమస్యలు, గ్రామాల సమస్యలు పరిష్కరించడానికి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఐటీడీఏ కార్యాలయానికి వచ్చిన జాటోత్ హుస్సేన్ నాయక్‌ను అధికారులు, ఆదివాసీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీ గిరిజనులకు రాష్ట్రస్థాయిలో కానీ, జిల్లా స్థాయిలో కానీ పరిష్కారం కానీ సమస్యలు పరిష్కరించడానికి ప్రధానమంత్రి మోదీ ఎస్సీ, ఎస్టీ కమిటీలను తనని నియమించడం జరిగిందని, ఎప్పటినుండో ఆదివాసీ గిరిజనులకు సంబంధించిన సమస్యలు తప్పనిసరిగా పరిష్కరిస్తానని, ఎస్టీ కమిషన్ గురించి మారుమూల ప్రాంత ఆదివాసీ గిరిజనులకు తప్పనిసరిగా నేటి యువత తెలియజేయాలని ఆయన అన్నారు. ఐటీడీఏ అనేది గిరిజన సంక్షేమం కొరకే ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా గిరిజన గ్రామాలలో విద్యా, వైద్యం రహదారి సౌకర్యం తప్పనిసరిగా ఉండేలా ఐటీడీఏ అధికారులు శ్రద్ధ చూపాలని అన్నారు. భూ సమస్యలు కానీ, వ్యక్తిగత సమస్యలు కానీ ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే పెండింగ్‌లో ఉన్న వాటిని ప్రతిపాదనలు తయారు చేసి పది రోజుల్లో నివేదిక అందజేయాలని ఐటీడీఏ అధికారులకు ఆదేశించారు. ఐటీడీఏలో పనిచేసే అధికారులు గిరిజన సంక్షేమం అభివృద్ధి కోసం అధికారులు కృషి చేయాలని, గిరిజన హాస్టల్‌లను గురుకులాలుగా మార్చి సౌకర్యాలు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు అడిగిన చోట్ల ప్రవేశ పరీక్షలతో సంబంధం లేకుండా సీట్లు కేటాయించాలని అన్నారు. గిరిజనులకు పోడు పట్టాలు, గిరిజన పాఠశాలల్లో సమస్యలు గురించి ఆదివాసీ గిరిజన నాయకులు అర్జీలు సమర్పించగా, గిరిజన రైతులకు పోడు పట్టాల విషయమై చర్యలు తీసుకోవాలని, కొన్ని చోట్ల పోడు సాగు చేస్తున్న పట్టాలు లేవని పరిశీలించి తగు న్యాయం చేయాలని, అలాగే ట్రైకార్ పథక లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని, అంగన్వాడీ సెంటర్లలో ఉన్న చిన్నారులకు పౌష్టిక ఆహారం పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే గిరిజన వికాసంపై గిరిజనులతో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, పాఠశాలల్లో ఎప్పటికప్పుడు పచ్చదనం పరిశుభ్రత వెల్లివిరిసేలా జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా గిరిజనులకు సంబంధించిన కేసులుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. అనంతరం ఐటీడీఏ అధికారులు, గిరిజన నాయకులు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఎంఎస్ఎంఈ యూనిట్ మహిళలు తయారు చేసిన సబ్బులు, షాంపూలు పరిశీలించి వారి జీవనోపాధికి తప్పనిసరిగా కృషి చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైకర్ జీఎం శంకర్‌రావు, ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, ఆర్డీవో దామోదర్ రావు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, గురుకులం ఆర్‌సీఓ వెంకటేశ్వరరావు, అగ్రికల్చర్ ఏడి భాస్కర్, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఎస్ఓ సురేష్ బాబు, డిఎంహెచ్ఓ భాస్కర్, ఐటీడీఏ విభాగంలోని అధికారులు, సిబ్బంది, ఆదివాసీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలోని పరిశ్రమల్లో పనిచేసే ఉద్యోగులు గిరిజనులై ఉండాలి

**-పరిశ్రమలు గిరిజనులకే ప్రాధాన్యత కల్పించాలి**

**-జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్**

సారపాక, ప్రభాతవార్త :



గిరిజన గ్రామాలలో ప్రభుత్వం, ప్రైవేటు రంగాలలో పనిచేసే ఉద్యోగులు తప్పనిసరిగా గిరిజనులై ఉండాలని, ఆ సంస్థలు అధిక ప్రాధాన్యత గిరిజనులకు ఇచ్చి వారి కుటుంబాలను పోషించుకునే విధంగా సంబంధిత ప్రభుత్వ రంగ సంస్థల యజమానులు వెసులుబాటు కల్పించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. శనివారం బీపీఎల్ గెస్ట్ హౌస్‌లో ఐటీసీలో పనిచేసే కార్మికుల సమస్యల గురించి యూనియన్ ప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐటీసీలో పనిచేసే సిబ్బంది తెలంగాణ వారై ఉండి అందులో ఎక్కువ శాతం గిరిజనులకే అవకాశం ఇవ్వాలని, వారు పనిచేసే చోట తప్పనిసరిగా మేనేజ్మెంట్ సక్రమంగా వేతనాలు వారికి అనేక సదుపాయాలు కల్పించాలని, చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని క్యాడర్ వాళ్లకి సమానంగా సదుపాయాలు కల్పించాలని అన్నారు. మారుమూల ప్రాంతంలో అదీను గిరిజన ఏజెన్సీ ఏరియాలో ఐటీసీ నిర్మాణం చేపట్టడం వలన ఎంతో మందికి జీవనాధారం కల్పించడం సంతోషకరమైన విషయమే కానీ, దాంటో పనిచేసే వర్కర్లతో మొదలుకొని అధికారుల వరకు గిరిజనులు మాత్రం తప్పనిసరిగా ఉండాలని, ఆ దిశగా యూనియన్ నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఏజెన్సీ ఏరియాలో 1/70 యాక్ట్ ప్రకారం గిరిజన గ్రామాలలో ప్రతి గిరిజన కుటుంబాలకు ఉద్యోగాల పరంగా అవకాశం ఇచ్చే విధంగా కృషి చేస్తానని, ఐటీసీ వల్ల ఇబ్బందులు పడేది గిరిజనులు, గిరిజన కుటుంబాలు, రైతులు మాత్రమేనని, వారికి భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు రాకుండా తప్పనిసరిగా గిరిజనులు ఐటీసీలో నియామకం అయ్యేలా చర్యలు చేపట్టాలని, అందుకు యూనియన్ నాయకులు కలిసికట్టుగా ఉండి పనిచేయాలన్నారు. ఐటీసీలో పనిచేసే వర్కర్లను వారి ప్రతిభను బట్టి, చదువును బట్టి మూడు సంవత్సరాలకు ఒకసారి ప్రమోషన్స్, ట్రాన్స్ఫర్స్ తప్పనిసరిగా చేపట్టాలని అన్నారు. మరల భద్రాద్రికొత్తగూడెం జిల్లా పర్యటనకు వచ్చేసరికి తప్పనిసరిగా ఐటీసీలో పనిచేసే ఉద్యోగుల నుంచి మొదలుకొని కార్మికుల వరకు గిరిజనులు ఉండేలా సంబంధిత యూనియన్ నాయకులు కృసి చేయాలని ఆయన అన్నారు. అనంతరం యూనియన్ నాయకులు ఎస్సీ, ఎస్టీ కమిషన్ జాటోత్ హుస్సేన్ నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రై కార్ జీఎం శంకర్‌రావు, ఆర్డీవో దామోదర్ రావు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, వివిధ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంకు బ్రాండ్ ఇమేజ్ ఉండేలా నగర అభివృద్ధి జరగాలి





### రోడ్ల వెడల్పుతోనే నగర అభివృద్ధి సాధ్యం

### ఆదాయ పెంపునకు ప్రణాళిక చర్యలు చేపట్టాలి

### ఖమ్మం నగర అభివృద్ధిపై మంత్రి తుమ్మల సమీక్ష

**కార్పొరేషన్, జులై 13, ప్రభాతవార్త:** ఖమ్మం బ్రాండ్ ఇమేజ్ ఉండేలా నగర సమగ్ర అభివృద్ధి జరగాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత జౌళిశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి ఖమ్మం నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో నగర అభివృద్ధిపై కార్పొరేటర్లు, అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంనగరం, అందంగా పరిశుభ్రంగా అందరికీ ఆమోద యోగ్యంగా ఉండలన్నారు. విద్య, వైద్యం, ప్రశాంతత ఉంటుందని అన్ని వర్గాలకు భరోసా కలగాలన్నారు. నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజి సాధిస్తానన్నారు. నగరంలో మంచి గాలి, సురక్షిత త్రాగునీరు, మంచి రోడ్లు, మంచి వాతావరణం కల్పించాలన్నారు. ఇండ్లు నిర్మించుకొని ఇంకనూ ఇంటి నెంబర్లు లేని ఇండ్లకు నిబంధనల మేరకు ఇంటి నెంబర్లు ఇవ్వాలన్నారు. పనులకు అధికారులు వెంటనే స్పందించాలని వారి పరిధిలోని పనులు వెంటనే పూర్తి చేయాలని ఆయన తెలిపారు. వర్షాకాలం కనుక శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రోడ్లు, విధులు పరిశుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలని, డ్రయినేజీలు ఎక్కడా బ్లాక్ కాకుండా, నీరు నిల్వకుండా ఉండేలా చూడాలన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. మీడియన్స్‌లో రోడ్లకు ఇరువైపులా మంచి మొక్కలు నాటాలని మొక్కలు నాటేటప్పుడు పైన కరెంట్ తీగలు, ముందు ముందు ఇబ్బందులు తలెత్తకుండా వుండేలా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. రోడ్ల వెడల్పుపై దృష్టి పెట్టాలన్నారు. రోడ్ల వెడల్పుతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. రోడ్ల వెడల్పుపై దృష్టి పెట్టాలన్నారు. రోడ్ల వెడల్పుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. రోడ్ల వెడల్పుకు ప్రజలను ఒప్పించాలన్నారు. వాహనాలు ఖమ్మం నగరంలోకి రాకుండా హైదరాబాద్ తరహాలో అమరావతి - దేవరాంపల్లి రోడ్ నిర్మాణం చేపడతామన్నారు. రోడ్లన్నింటికి సర్వీస్ రోడ్ల ఏర్పాటు చేస్తామన్నారు. వర్షాకాలం తర్వాత నగరంలో శాశ్వత పనులపై కార్యచరణ చేయాలన్నారు. అసెంబ్లీ తర్వాత ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేసి నగర అభివృద్ధికి చేయాల్సిన పనులకు కార్యరూపం తెస్తానన్నారు. ఈ మూడు నెలలు తాత్కాలిక ఏర్పాట్లతో ప్రజలకు త్రాగునీరు, విద్యుత్ శానిటేషన్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ నగర అభివృద్ధికి ప్రగతి ప్రణాళిక చేయాలన్నారు. ఆదాయం పెంపుకు ప్రణాళికబద్దంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్తి, వాణిజ్య, నీటి పన్నుల వసూలు వందశాతం జరగాలన్నారు. టౌన్ ప్లానింగ్ ద్వారా లే అవుట్ అనుమతుల నుండి ఆదాయం పెంచుకోవాలన్నారు. అనుమతి లేకుండా అనుమతుల విరుద్దంగా జరుగుతున్న నిర్మాణాలపై ముందస్తుగా హెచ్చరికలు చేస్తే సర్దుబాటు చేసుకుంటారని కలెక్టర్ తెలిపారు. చెత్త సేకరణ సమర్దవంతంగా చేయాలన్నారు. ప్రజల సమస్యలపై స్పందించి మెరుగైన సేవలు అందించాలన్నారు.

ఈ సమీక్షలో ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ శానిటేషన్ ప్రణాళిక చేసినట్లు వార్డుల వారిగా కార్పొరేటర్లకు అందజేయనున్నట్లు తెలిపారు. ఏబిసి కేంద్రం ద్వారా త్వరలో కుక్కల జనాభా నియంత్రణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జేసిబి, ట్రాక్టర్ పరికరాల మరమ్మత్తులు చేపట్టి, పూర్తి స్థాయిలో వినియోగంలోకి తెస్తామన్నారు. అంతకు ముందు నగరపాలక సంస్థకు మంత్రి హోదాలో వచ్చిన మంత్రిని మేయర్, కార్పొరేటర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు ఎలక్ట్రిసిటి ఎస్ఇ సురేందర్, ఖమ్మం ఆర్డీవో జి.గణేష్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

### - మణుగూరు ఏరియా సింగరేణి ఆస్పత్రిని సందర్శించిన జీఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 13 :** వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాదులపట్ల అప్రమత్తంగా ఉండాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శనివారం ఏరియా సింగరేణి ఆస్పత్రిని సందర్శించి పరిశీలించారు. అన్నివార్డుల్లోకి వెళ్లి రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం సీజనల్ వ్యాదులు ప్రభలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వైద్యులు, సిబ్బంది జాగ్రత్తగా ఉండాలన్నారు. టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, డయేరియా వంటి విషజ్వరాలు దోమలవల్ల వస్తాయని, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కాలనీలో ఫాగింగ్ నిర్వహించాలన్నారు. దోమలు, కుక్కల బెడద నుంచి కార్మికులను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని వైద్యసిబ్బందిని, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రామారావును ఆదేశించారు. కార్యక్రమంలో డీవైసీఎంవో మేరీకుమారి, డాక్టర్ శేషగిరిరావు పాల్గొన్నారు.

## 15న ఉపాధి హామీ ప్రజావేదిక

### - మణుగూరు ఎంపీడీవో టి.శ్రీనివాసరావు

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 13 :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మణుగూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని స్త్రీభవన్ భవన్ వద్ద 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక ఏర్పాటుచేస్తున్నట్లు ఎంపీడీవో టి.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 14గ్రామపంచాయతీలలో ఏప్రిల్ 1, 2023 నుంచి మార్చి 31, 2024 వరకు జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో జరిగిన పనులన్నింటిపై 16వ విడత సామాజిక తనిఖీ గ్రామస్థాయిలో ఈ నెల 9 నుంచి 14 వరకు నిర్వహించబడుతుందన్నారు. ఈ నెల 15న ఉదయం 10గంటలకు మణుగూరు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలోని స్త్రీభవన్ నందు ప్రజా వేదిక ప్రజలందరి సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ఉన్నత సాంప్రదాయాలను నవతరానికి అందించాలి

### ఆర్‌సిఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్

**ఖమ్మం, కల్చరల్, జులై 13, ప్రభాతవార్త:** నవతరానికి ఉన్నత సాంప్రదాయాలను నిరంతరం అందించాలని ఖమ్మం పీఠం ఆర్‌సిఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలియజేశారు. స్థానిక ఎస్ఎఫ్ఎస్ స్కూల్లో శనివారం లేటి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా సంఘ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. సంఘ సభ్యులు తమ పిల్లలను ఆదర్శవంతంగా జీవించేలా ఎప్పటికప్పుడు ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించాలని కోరారు. ఆర్‌సిఎం సంప్రదాయాలను సంఘ సభ్యులతో పాటు వారి పిల్లలు పాటించేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సంఘ సభ్యులు తాము సంపాదించిన వాటిలో మేత్రాసనం అభివృద్ధికి సహకరించాలని తెలియజేశారు. ఖమ్మం మేత్రాసనం ద్వారా ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ,బిఈడి, హెల్త్ సెంటర్లు నిర్వహిస్తున్నామని వీటి ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను నిబద్ధతతో అందిస్తున్నామని తెలిపారు. సమాజ అభివృద్ధిలో సంఘ సభ్యులు దృఢదీక్షతో సహకరించాలన్నారు. మేత్రాసనం విశ్వాసులందరికి ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తుందని తెలిపారు. లేటి కమిటి బాధ్యులు కొమ్ము ప్రసాద్, యం.ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉమ్మడి జిల్లా స్థాయి సమావేశంలో పాదర్ స్లీవప్ప, ఏపి ఆలిండియా క్యాథలిక్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవి, మాంట్ ఫోర్ట్, బల్లేపల్లి ఫాదర్లు, బ్రదర్స్, సిస్టర్స్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుంచి వచ్చిన లేటి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సభా అనంతరం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్‌ను లేటి కమిటి ఇంచార్జులు కొమ్ము ప్రసాద్, ఎం.ప్రసాద్‌లు శాలువా బొకేలతో ఘనంగా సత్కరించారు.

# మంత్ర ముగ్ధులను చేసిన స్వర నృత్య నీరాజన కార్యక్రమం



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆవరణంలోని చిత్రకూటమండపంలో శనివారం రాగ రమ్య సంస్థ ఆధ్వర్యంలో జరిగిన స్వర నృత్య నీరాజనం సాంస్కృతిక కార్యక్రమం చూపరులను మంత్రముగ్ధులను చేసింది. ఈ సందర్భంగా హాస్యబ్రహ్మ డా.శంకర నారాయణ మాట్లాడుతూ .. భారతీయ సంస్కృతి, ధర్మం మూర్తీభవించిన శ్రీరామచంద్రుడు వెలసిన భద్రాచలం తెలుగు ప్రజలకు రెండవ అయోధ్య అని, ఈ పుణ్యనేలలో భక్తి సంగీత నృత్యాలను ప్రదర్శించడం మా పూర్వజన్మ సుకృతమని అన్నారు. బాలబాలికలు ఆనందం కలిగించే కళలు ప్రదర్శించి మన దేశానికి ప్రపంచంలో మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. హైద్రాబాద్‌లోనే కాకుండా శ్రీశైలం, కాణిపాకం, అహోబిలం, శ్రీకాళహస్తి, స్వర్ణగిరి వంటి దేవస్థానాల్లో రాగ రమ్య సంస్థ ఆధ్వర్యంలో బాలల సంగీత కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారని అభినందించారు. దాదాపు 80 మంది బాలబాలికలు అద్భుతమైన కళలు ప్రదర్శించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. అనంతరం రాగ రమ్య సంస్థ నిర్వహకురాలు రమ్య మాట్లాడుతూ .. శ్రీరాముని అనుగ్రహంతో, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ప్రత్యేక ప్రోత్సాహంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత, నృత్య గురువులు దుర్గాభవాని, విద్యాలత, జయశ్రీ, డా.సౌజన్యరాజన్, కళాకారులు ముళ్లమోహన్‌కుమార్, కొండల్‌రావు, లాస్య, భారతి తదితరులు హాజరయ్యారు.

# మంత్రి తుమ్మలకు వినతి ఇచ్చిన కార్పొరేటర్

**కార్పొరేషన్, జులై 13, ప్రభాతవార్త:**
నగరంలో స్థానిక మున్సిపాలిటి కార్పొరేషన్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు 25వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు, డివిజన్లో డ్రైనేజ్ సమస్యల గురించి వినతిపత్రాన్ని సమర్పించారు. వర్షాకాలం వస్తే డివిజన్లో అద్దంకి వారి వీధి, రిక్కాబజార్ ఏరియాలో మోకాళ్ల లోతు నీరి చేరి ఇళ్లలోకి వెళ్తుందని ఆ ప్రాంతంలో నివసించే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని కావున డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించి రోడ్డు వెడల్పు తగ్గిన ఎత్తు పెంచాలని కోరారు. మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తారని అలాగే డివిజన్లో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని 25వ డివిజన్ కార్పొరేటర్ పేర్కొన్నారు. ముత్యాలమ్మగుడి జంక్షన్ నుండి రిక్కాబజార్ వరకు రోడ్డు కేవలం 10 అడుగుల నుండి 15 అడుగులు మాత్రమే ఉంది. కాని చుట్టు ప్రక్కల రోడ్డులు పాకబండబజార్, ముస్తఫానగర్, చర్చికాంపౌండు, మొదలగు రోడ్లు వెడల్పు చేయడం వలన 25వ డివిజన్ నందు



రోడ్డు వెడల్పు తక్కువ అయి వచ్చి వెళ్ల వాహనములకు బాగా ట్రాఫిక్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా ఆరోడ్డులో రెండు మూడు స్కూల్ ఉండటం వలన ట్రాఫిక్ ఇంకా ఇబ్బందిగా మారి ప్రజలు ప్రయాణీకులు అసౌకర్యమునకు గురిఅవుతున్నారు. సదరు విషయమై గతంలో అనగా 2006వ సంవత్సరములోనే సదరు రోడ్డు అనగా పురపాలక సంఘం నుండి రిక్కాబజార్ ద్వారా ముత్యాలమ్మ గుడి జంక్షన్ వరకు 33 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు మంజూరు కొరకు ఆర్‌సి నెం.01/1967/ఆర్డ బ్ల్యూ/0807 తేది:12.09.2006న నోటిసు ఇచ్చియున్నారు. అట్టి నోటిసును ప్రజలు అందరూ అంగీకరించి సదరు రోడ్డుకు ఇష్టపూర్వకంగా సంతకములు చేసియున్నారు. టౌన్ ప్లానింగ్ వారు గత కొన్ని రోజుల క్రితం మార్కింగ్ చేసియున్నారు. కావున తమరు సదరు విషయమును పరిశీలించి రిక్కాబజార్‌నుండి ముత్యాలమ్మ గుడి సెంటర్ వరకు 33 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డును వెడల్పు చేయాలని ప్రజలు కోరారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## సుదర్శ వరహా హోమం

### బాబా వారికి పెరుగు, గోధుమలతో అభిషేకం

**ఖమ్మం కల్చరల్, జులై 13, ప్రభాతవార్త:**
గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా ఆషాడ శుద్ధ పుష్టి పురస్కరించుకొని మూడవరోజు గాంధీచౌక్ శ్రీ వరప్రదాత షిర్డీ సాయి మందిరంలో సాయినాథునికి పెరుగు, గోధుమలతో అభిషేకం, ఆరోగ్యం కొరకు సుదర్శన వరహా హోమం నిర్వహించారు. అలాగే సాయి హారతులు, నీరాజన మంత్రపుష్పము, చతుర్వేదస్వస్తి, పవళింపుసేవ వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మందిర కమిటి చైర్మన్ డాక్టర్ వేములపల్లి వెంకటేశ్వరరావు దంపతులు, కార్యదర్శి అర్వపల్లి నిరంజన్ దంపతులు, కోశాధికారి కురువెళ్ల వెంకటజగన్మోహన్రావు దంపతులు, పొట్టి ప్రసాద్ దంపతులు, కాకరపర్తి సూరి దంపతులు, భజన నాగేశ్వరరావు దంపతులు సాయినాథుని భక్తులు, సభ్యులు పాల్గొన్నారు.



## త్రివేణిలో హౌస్ ఎలక్షన్స్

**ఖమ్మం విద్యావిభాగం, జులై 13, ప్రభాతవార్త:**

నగరంలోని త్రివేణిపాఠశాలలో శనివారం హౌస్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులను ఆలుగు రంగుల పేర్లతో చత్రపతి శివాజీ, బ్లూహౌస్, రాజరాజ నరేంద్ర గ్రీన్ హౌస్, శ్రీకృష్ణదేవరాయ, గణపతి దేవా ఎల్లో హౌస్‌లాగా విభజిస్తారని ఈ హౌస్‌లో ఉన్న విద్యార్థిని విద్యార్థులు వారి హౌస్‌లకు సంబంధించి లీడర్స్ కో-లీడర్స్, ట్రెజరర్ మొదలైన బాధ్యతలను నిర్వర్తించడానికి తమ తోటి విద్యార్థుల నుండి ఎంపిక చేసుకుంటారు. ఈ ఎంపిక ప్రక్రియ మాక్ పోలింగ్ లాగా నిర్వహిస్తామని తెలిపారు. ఎన్నికైన విద్యార్థులు తమ తమ బాధ్యతల్లో సంవత్సర మంతా కొనసాగుతారని మరుసటి సంవత్సరానికి మరల ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, త్రివేణి, కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కాట్రగడ్డ మురళీకృష్ణ, స్వప్న, ముస్తఫా, శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఎస్సైగా పూర్తి బాధ్యతలు చేపట్టిన విజయలక్ష్మి

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణ అదనపు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జీ. విజయ లక్ష్మి శనివారం పూ ర్తి బాధ్యతలను చేప ట్టారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేశారు. కాగా విజయలక్ష్మి ఆగష్టు 04,2023న భద్రాచలం అదనపు ఎస్సై బాధ్యతలు చేపట్టారు. దీంతో పట్టణ ప్రముఖులు, పోలీసు సిబ్బంది విజయలక్ష్మికు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్‌సర్వసభ్య సమావేశం విజయవంతం

**కార్పొరేషన్, జులై 13,ప్రభాతవార్త:**
నగరంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఆసోసియేషన్ సర్వసభ్య సమావేశం షాదిఖానాలో శనివారం విజయవంతంగా జరిగింది. ఖమ్మం టౌన్ ఫోటోగ్రాఫర్ కి.శే. బానోతు శ్రీను వాళ్ల భార్యకి రూ.10,000/-లు చెక్ రాష్ట్ర సంఘం తరపున అందజేయడం జరిగింది.ప్రకృతి వైపరిత్యం వల్ల వాళ్ల ఇల్లు కూలిపోయినందుకు అత్యవసర సహాయం కింద ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు అనుభవిస్తున్న సమస్యల గురించి ముందు ముందు జరగవలసిన కార్యచరణ గురించి చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఫోటో అండ్



వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హుస్సేన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మారగాని వెంకట్, కన్నెగుంట్ల అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు సుధాకర్, ఖమ్మం పట్టణ అద్యక్షులు రఘు, కార్యదర్శి రాజా, బాబా కోశాధికారి తిరుపతిరావు, ఉపాధ్యక్షులు లాస్య, అంజి, అఖిల్, కార్తిక్, సంతోష్, అనిల్, పట్టణ కమిటి సభ్యులు అధిక సంఖ్యలో ఫోటోగ్రాఫర్స్ పాల్గొని విజయవంతం చేశారు.

## సర్వజ్ఞలో చిన్నారుల మోహందీ వేడుకలు




**ఖమ్మం,విద్యావిభాగం, జులై 13, ప్రభాతవార్త:**
స్థానిక వీడియోస్ కాలనీలో సర్వజ్ఞ పాఠశాలలో శనివారం మెహందీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె.నీలిమ మాట్లాడుతూ ఆషాడమాసంలో తల్లులు తమ పిల్లలకు గోరింటాకు పెట్టి మురిసిపోతుంటారని అయితే ఇది కేవలం అందంగా కనిపించేందుకు మాత్రమే కాదని గోరింటాకు వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు. వర్షాల వల్ల ఒంట్లో వేడి అలానే ఉంటుందని బయట వాతవరణానికి సమానంగా మన శరీరం మారదు కాబట్టి దానితో సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని తెలియజేశారు. గోరింటాకు వేడిని తగ్గించే గుణం ఉంటుందని అంతేకాకుండా రోగనిరోధక శక్తిని పెంచే రక్తప్రసరణ సక్రమంగా జరిగేలా చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్స్ ఆర్.వి.నాగేంద్రకుమార్, కె.నీలిమ, పాఠశాల ప్రిన్సిపల్ అరుణదీప్తి, బోదన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరామకృష్ణ విద్యాలయంలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

**ఖమ్మం విద్యావిభాగం, జులై 13, ప్రభాతవార్త:**



నగరంలోని గుట్టలబజార్ శ్రీరామకృష్ణ విద్యాలయంలో శనివారం కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమం వేడుకగా జరిగింది. అభయా ఫౌండేషన్ హైద్రాబాద్ వారు రీగల్ రెక్నాపర్డ్ అనే కార్పొరేట్ సంస్థ సౌజన్యంతో ఖమ్మంలోని వివేకానంద ఇన్సిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స వారి ప్రోత్సాహంతో శ్రీరామకృష్ణ విద్యాలయం పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్‌ను స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి బాలచంద్ర హాజరై విద్యార్థులను ఆచార్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆటపాట గేయం అభినయం ద్వారా విద్య నేర్పించే విధానాన్ని వివరిస్తూ మాట్లాడారు. విద్యార్థులు సమాజంలో ఎదురవుతున్న సమస్యలను ఎలా ఎదుర్కోవాలి అనే అంశం గురించి అభయా భవితలోని 10అంశాల ద్వారా వివరించారు. పాఠశాల అధ్యక్షులు గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో పిల్లలకు విలువలతో కూడిన విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన, అందులోనూ కంప్యూటర్ విద్య ఎంతో అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి శ్రీనివాసరావు, వేమవరపుసుబ్బారావు, అశోక్, యుగేందర్, చరణ్, నారాయణ, తెలంగాణ నారాయణ పాఠశాల అధినేత చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలకు ఆదర్శం ములకనూరు సహకార సంఘం

### - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల





*పాల్వంచ టౌన్, జూలై 13 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ సహకార సంఘాలకు ములకనూరు సహకార సంఘం ఆదర్శంగా నిలుస్తుందని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ సహకార సంఘం పాలకవర్గం సభ్యులు ఇటీవల హన్మకొండ జిల్లాలోని ములకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం, మార్కెటింగ్ సొసైటీని సందర్శించారు. సొసైటీ సభ్యుల పర్యటన వివరాలను కొత్వాల విలేఖరులకు తెలిపారు. ములకనూరు సొసైటీ ద్వారా రైతులకు పంట రుణాలతో పాటు అన్ని రకాల రైతు రుణాలు ఇస్తున్నారన్నారు. మొత్తం ఉన్న 14 గ్రామాల్లో గోడౌన్లు నిర్మించి వాటి ద్వారా ధాన్యం, పత్తి లాంటి పంటలను నేరుగా కొంటారన్నారు. తమ సొంత మిల్లుల్లోనే ధాన్యాన్ని బియ్యం చేసి నేరుగా వారే అమ్ముతున్నారన్నారు. సంఘం ద్వారా వ్యవసాయ అధికారులను నియమించి వారి నుంచి తగు సూచనలు స్వీకరించి రైతులు వారి సలహాలను ఇస్తారన్నారు. సంఘం ద్వారా ధాన్యం కొనుగోలు, విత్తనాల శుదినద చేయడం, పట్టి జిన్నింగ్ మిల్లులు, రైస్ మిల్లులు, పెట్రోల్ బంక్, గ్యాస్ డీలర్ షిప్, సూపర్ బజార్ లాంటి వ్యాపారాలు చేపడుతుందని కొత్వాల అన్నారు. మహిలా సంఘాలకు పలు ఉత్పత్తి కేంద్రం దేశానికే తలమానికంగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కో ఆపరేటీవ్ ట్రైనర్ సాంబయ్య, సొసైటీ వైస్ చైర్మన్ కామేపల్లి కనక్ష్, డైరెక్టర్లు కనగాల నారాయణ, చౌగాని పాపారావు, సామ జనార్ధన్‌రెడ్డి, మైనేని వెంకటేశ్వర్లు, భూక్యా కిషన్, యర్రంశెట్టి మధుసూధన్‌రావు, నిమనమల సువర్ణ, బర్ల వెంకటరమణ, సీఈవో జి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ

*సుజాతనగర్/కొత్తగూడెం, - ప్రభాతవార్త:*

సుజాతనగర్ మండలంలోని నిమ్మలగూడెం మండల ప్రాథమిక పాఠశాలలో రెండో విడతగా ఏకరూప దుస్తులను హెచ్ఎం మద్దెల శివకుమార్





అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు అన్ని రకాల ఉచిత సౌకర్యాలు, ఉత్తమ బోధన ఉంటుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అన్ని బట్టీ పట్టి పుస్తకాల పురుగుల్లా, బావిలో కప్పల్లా తయారై పెరిగి పెద్దయ్యాక సామాజిక స్పృహ లేకుండా కేవలం తనూ, తన కుటుంబం అన్నట్లు ఉంటారని అన్నారు. అదే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే ఉతనతమ పౌరులుగా, విశాల దృక్పదంతో తయారవుతారని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీచర్ షఫీ అహ్మద్, సిబ్బంది రజిత, లావణ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు తప్పనిసరిగా గిరిజనులై ఉండాలి

### - జాతీయ ఎస్టీ కమీషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్

*పాల్వంచ, జూలై 13 - ప్రభాతవార్త:*



ఏజెన్సీ ఏరియాలోని ప్రభుత్వం, ప్రైవేట్ రంగాల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు తప్పనిసరిగా గిరిజనులై ఉండాలని, సంస్థ యజమానులు అధిక ప్రాధాననయత గిరిజనులకు ఇచ్చి వారి కుటుంబాలకు ఆసరా కల్పించాలని జాతీయ ఎస్టీ కమీసన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. శనివారం నవభారత్ కేటీపీఎస్ ప్లాంట్ కాన్ఫరెన్స్ హాల్‌లో రెండు కంపెనీలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికుల సమస్యల గురించి సంస్థ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నవభారత్, కేటీపీఎస్‌లో పనిచేసే సిబ్బంది తెలంగాణ వారై ఉండి అందులో ఎక్కువ శాతం గిరిజనులకే అవకా శం ఇవ్వాలని, వారు పనిచేసే చోట తప్పని సరిగా యాజమాన్యం సక్రమంగా వేతనాలు, వారికి అనేక సదుపాయాలు కల్పించాలని అన్నారు. చిన్నాపెద్దా తేడా లేకుండా అన్ని క్యాడర్ వాళ్లకి సమానంగా సదుపాయాలు కల్పించాలని అన్నారు. నవభారత్, కేటీపీఎస్ సంస్థ నిర్మాణ సమయంలో చుట్టుపక్కల నష్టపోయిన వారికి తప్పనిసరిగా ఉపాధి అవకాశాలు కల్పించాలని, ముఖ్యంగా లోకల్‌గా ఉన్న నిరుద్యోగ గిరిజన యువకులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మారుమూల ప్రాంతంలో అదీను గిరిజన ఏజెన్సీ ఏరియాలో నవభారత్, కేటీపీఎస్ నిర్మాణం చేపట్టడం వల్ల ఎంతో మందికి జీవనాధారం కల్పించడం సంతోషకరమైన విషయం అన్నారు. కేటీపీఎస్‌లో 2449 మంది వివిధ కేటగిరి హోదాల్లో పనిచేస్తున్నారని, అందులో ఇంజనీరింగ్, అకౌంట్స్ సర్వీసుల్లో 59 మంది గిరిజనులు, 466 మంది గిరిజనేతరులుగా, మానిటరింగ్ సర్వీసులో 233 మంది గిరిజనులు, 312 మంది గిరిజనేతరులు, ఆర్టిజన్ స్టాఫ్ 793 మంది గిరిజనులు, 586 మంది గిరిజనేతరులు పనిచేస్తున్నారని ఎస్టీ కమీషన్‌కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం గిరిజన ఉద్యోగుల సంఘం భవనంలో ఎస్టీ కమీషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్‌ను శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ జీఎం శంకర్‌రావు, నవభారత్ సీఎండీ శరత్‌బాబు, జీఎం రాజేశ్వరరావు, కేటీపీఎస్ సీఈ ప్రభాకర్‌రావు, శ్రీనివసారావు, ఆర్డీవో మధుసూధన్, తహసీల్దార్ వివేక్, లైజన్ ఆఫీసర్ చంద్రమోహన్, డీఎస్‌వో ప్రభాకర్‌రావు, నరసింమారావు, సర్వేశ్వర్ దొర, రాందాస్, మంగీలాల్, నాయకులు పాల్గొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

# జగన్నాథపురం - సోములగూడెం రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు



*పాల్వంచ, జూలై 13 - ప్రభాతవార్త:*

మండలంలోని జగన్నాథపురం ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి సోములగూడెం వెళ్లే రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులకు అధికారులు చర్యలు చేపట్టనున్నారని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని జగన్నాథపురం గ్రామస్తుల ఆహ్వానం మేరకు శనివారం ఆయన గ్రామంలో పర్యటించారు. హైస్కూల్ రోడ్ అంతా బురదమయంగా, నడిచేందుకు వీలు లేకుండా



ఉందని, రైతు వేదిక, హాస్పిటల్, నర్సరీ అన్ని ఈ రోడ్డులోనే ఉన్నాయని, వర్షాల వల్ల రోడ్డు అపరిశుభ్రంగా తయారైందని, విద్యార్థులు, ఉపాధ్యాయులు నడిచేందుకు కూడా కష్టంగా ఉందని ప్రజలు ఏకరువు పెట్టారు. వెంటనే స్పందించిన ఆయన ఎంపీవో నారాయణతో మాట్లాడి తాత్కాలిక మరమ్మతులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముతనతయ్య, కొండం వెంకన్న, వై.వెంకటేశ్వర్లు, పుల్లయ్య, గంధం నరసింహారావు, తాళ్లూరి షన్ముఖచారీ, ధర్మసోత్ సేవియా, బ్రహ్మచారీ, కామాచారి, పెండ్లి రామిరెడ్డి, మాలోత్ సీత, శాంతివర్ధన్, గండు భరత్, పాంటీని నరేష్, ఉప్పల్‌రావు, మాలోత్ శంకర్, కోక్యా, మాలోత్ భగవాన్, గోపా, అబ్దుల్లా, అంగోత్ రమేష్‌లు పాల్గొన్నారు.

# తల్లాడ ప్రభుత్వాసుపత్రిలో పసికందు మృతి

*తల్లాడ, జూలై 13, ప్రభాతవార్త*



తొమ్మిది నెలల గర్భవతి నెలలు పూర్తిగా నిండటంతో డెలివరీ కోసం తల్లాడ ప్రభుత్వాసుపత్రిలో చేరగా, పురిటి నొప్పులు రావడం ఆలస్యం కాగా, పండంటి పాప కడుపులోనే మృతిచెందగా తల్లి రక్తస్రావం కావడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. మండల పరిధిలోని మల్లవరంకు చెందిన దడిపల్లి అశోక్ తన భార్య లావణ్యను రెండవ కాన్పు నిమిత్తం ఆశా కార్యకర్త సహాయంతో శుక్రవారం తల్లాడ ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. నొప్పులు రాకపోవడంతో వైద్యాధికారి ఆసుపత్రిలోనే ఉంచగా సాయంత్రం సమయంలో నొప్పులు ఆలస్యం కాగా బిడ్డ పిండం అడ్డం తిరగడంతో పసికందు మృతిచెందగా తీవ్ర రక్తస్రావం కావడంతో తల్లి లావణ్యను ఖమ్మం ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. స్టాఫ్ నర్స్, ఓ ఎఎన్ఎం నిర్లక్ష్యం వల్లే పసికందు మృతిచెందినట్లు లావణ్య భర్త అశోక్ మండల వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్‌కు ఫిర్యాదు చేయగా ఆయన వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, సత్తుపల్లి డివిజన్ అదనపు వైద్యాధికారికి ఫిర్యాదు చేశారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# పింఛన్ రికవరీ దుర్మార్గపు చర్య

**- మున్సిపాలిటీలో 42 మందికి ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలి**
**- కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ**



*కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త:*
అమలుకాని హామీలతో ప్రజలను మోసం చేయడానికి మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పింఛన్ రికవరీ దుర్మార్గపు చర్య అని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. పండు ముసలోళ్లను డబ్బులు తిరిగి ఇవ్వాలని నోటీసులు ఇవ్వడం దారుణమని, నాడు అర్హులుగా గుర్తించిన వారు నేడు అనర్హులుగా అధికారులకు ఎలా కనిపిస్తారని ప్రశ్నించారు. కేసీఆర్ ఇచ్చిన పింఛన్ పైసలు రేవంత్‌రెడ్డి లాక్కుం ట ు న ా ౦ ొ ని ఆరోపించారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో 42 మందికి ఇచ్చిన నోటీసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ నాయకత్వంలో గత ప్రభుత్వం వృద్దులకు, ఒంటరి మహిళలకు, చేనేత, కల్లుగీత, బీడీ కార్మికులకు ఇచ్చిన రూ.2016, దివ్యాంగులకు రూ.4116 ఆర్థిక సాయం ఇచ్చిందని, మాయమాటలతో గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ ఏవో సాంకేతిక కారణాలు చూపిస్తూ వేలాది మంది ఆసరా పెన్షన్ లబ్దిదారుల నుంచి డబ్బును ప్రభుత్వానికి వెనక్కు ఇవ్వమని నోటీసులు ఇస్తోందని, ఇది సరికాదని అన్నారు. ఒంటరి మహిళలు, అనేక రకాల వ్యాధులతో బాధపడుతూ చివరి జీవితపు అంచున ఉన్న వృద్దుల నుంచి కేసీఆర్ సర్కార్ ఇచ్చిన ఆసరా పెన్షన్ సొమ్మును తిరిగి లాక్కోవడానికి ప్రయత్నించడం సరికాదని అన్నారు. ప్రభుత్వం పింఛన్ల రికవరీపై పునరాలోచన చేసి పంపిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని కోరారు.

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన రంగాకిరణ్



*కొత్తగూడెం, జూలై 13 - ప్రభాతవార్త:*
బీజేపీ రాష్ట్ర అద్యక్షుడు, కేంద్ర బొగ్గుగనుల శాఖా మంత్రి కిషన్‌రెడ్డిని శనివారం జిల్లా బీజేపీ అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ మర్యాద



పూర్వకంగా కలిశారు. జిల్లాలో బీజేపీ పార్టీలో జరుగుతున్న పరిణామాల గురించి ఆయనకు క్లుప్తంగా వివరించారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని రాష్ట్ర అధ్యక్షుడు చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక అసెంబ్లీ కన్వీనర్ బిక్షపతి, ఇల్లెందు అసెంబ్లీ కన్వీనర్ గోపీకృష్ణ, భద్రాచలం అసెంబ్లీ కన్వీనర్ త్రినాధరావు, అశ్వారావుపేట అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## ఇసుకలారీని పట్టుకున్న అటవీ అధికారులు




*లక్ష్మీదేవిపల్లి, జూలై 13 - ప్రభాతవార్త:*
అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని అటవీ అధికారులు శనివారం పట్టుకున్నారు. స్థానిక ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద భద్రాచలం నుంచి ఖమ్మంకు ఇసుక తరలిస్తున్న లారీని అనుమానం వచ్చి అటవీ అధికారులు ఆపి పరిశీలించారు. ఇసుక తరలింపునకు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో లారీని సెంట్రల్ పార్కుకు తరలించారు. పాల్వంచ జగన్నాథపురం పెద్దమ్మతల్లి టెంపుల్ దగ్గర ఉంటున్న లక్ష్మణ్‌కు చెందిన లారీగా అధికారులు గుర్తించారు. కేసు నమోదు చేసినట్లు రేంజ్ ఆఫీసర్ సురేష్ తెలిపారు.


## ఎస్సై ఆత్మహత్యకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

*కొత్తగూడెం అర్బన్, జూలై 13 - ప్రభాతవార్త:*



జిల్లాలోని అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య ఉదంతంపై తెలంగాణ రాష్ట్ర దళిత సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర డీజీపీని కలిసి విన్నవించారు. హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు పూల రవీందర్, రాష్ట్ర చర్మకారుల సంఘం అధ్యక్షుడు కూసపాటి శ్రీనివాస్‌లు డీజీపీని కలిసి ఎస్సై ఆత్మహత్యకు కారణమైన సీఐ జితేందర్‌రెడ్డి, నలుగురు కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. వారు చేసిన తప్పిదానికి సస్పెన్షన్ కాదని, కఠిన చర్యలు తీసుకోవాలని, అప్పుడే ఎస్సై ఆత్మకు శాంతి కలుగుతుందని అన్నారు. సానుకూలంగా స్పందించినర డీజీపీ దోషులు ఎవరైతే ఉన్నారో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ హామీపై దళిత సంఘాలన్నీ కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నాయకలు, కార్యకర్తలు, మాలమహానాడు, ఎంఆర్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పింఛన్లు రికవరీ చేస్తే పోరాటం తప్పదు





*కొత్తగూడెం టౌన్, జూలై 13 - ప్రభాతవార్త:*
వృద్దులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళల నుంచి పింఛన్లు రికవరీ చేస్తే పోరాటం తప్పదని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు మీకు వేరే ఆదాయ మార్గాలు వస్తున్నాయని, మీకు ఇప్పటి వరకు వస్తున్న పెన్షన్ డబ్బులు మొత్తం తిరిగి చెల్లించాలని మున్సిపాలిటీలు, పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేయడం హాస్యాస్పదమని అన్నారు. నిరుపేద వృద్దులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు ప్రభుత్వం ఇచ్చే ఆసరా పెన్షన్‌తోనే బతకలేరని, వాళ్లు స్వతహాగా ఆదాయ మార్గాలు ఎంచుకొని కష్టపడి జీవిస్తున్నారని, వాళ్లకు వేరే ఆదాయ మార్గాలు వస్తే వాటిని సాకుగా చూపుతు పెన్షన్ రద్దు చేయడం సరికాదని అన్నారు.


## సింగరేణి ఆస్తుల పరిరక్షణకు కృషి చేయాలి



*కొత్తగూడెం సింగరేణి, జూలై13 - ప్రభాతవార్త:*
శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలతో సింగరేణి ఆస్తుల పరిరక్షణకు కృషి చేయాలని సెక్యూరిటీ శిక్షణాధికారి అన్నారు. కొత్తగూడెంలోని ఎస్అండ్‌పీసీ శిక్షణా కేంద్రంలో 77వ బ్యాచ్ సెక్యూరిటీ గార్డులకు రెండువారాల శిక్షణా ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణా సమయంలో శారీరక దృఢత్వం, డ్రిల్, సెక్యూరిటీ ఆపరేషన్స్, ప్రథమ చికిత్స, అగ్నిమాపక శిక్షణలు, కంపెనీ చట్టాలు - న్యాయాలు అనే అంశాలపై నిష్ణాతులతో తరగతులను నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో సెక్యూరిటీ శిక్షణాధికారి ఎండీ.జాకీర్ హుస్సేన్, ట్రైనింగ్ ఇన్స్‌పెక్టర్ కె.సత్యనారాయణ మాట్లాడుతు శిక్షణలో అభ్యసించిన విషయాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, సంస్థ ఆస్తుల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన జయరాజ్, సమ్మయ్య, ఆయాజ్‌లకు బహుమతులను అందజేశారు. జ్యోతి అనాథశరణాలయం నిర్వాహకులకు నిత్యవసర వస్తువులను అందజేశారు.

## వృత్తివిద్యా శిక్షకులు, అభ్యాసకులకు ఆహ్వానం

*కొత్తగూడెం సింగరేణి, జూలై13 - ప్రభాతవార్త:*



సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో పలు వృత్తివిద్యా కోర్సుల్లో శిక్షణను ఇచ్చే శిక్షకులు, నేర్చుకునే వారి (అభ్యాసకులు) నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ జీఎం పర్సనల్, వెల్ఫేర్ శామ్యూల్ సుధాకర్ తెలిపారు. టైలరింగ్, బ్యూటిషీయన్, ప్రీప్రైమరీ టీచర్ కోచింగ్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్ వృత్తివిద్యలను నేర్పించేవారితో పాటు అభ్యసించడానికి ఆసక్తి కలిగిన సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల నిరుద్యోగ మహిళల నుంచి దరఖాస్తులను కోరుతున్నామన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్నవారికి ఖాదీగ్రామోద్యోగ్ మహా విద్యాలయ, హైదరాబాద్ వారు ధృవీకరణ పత్రాలను అందజేస్తారన్నారు. ఆశించిన దానికంటే ఎక్కువ దరఖాస్తులు వస్తే ఎంత మందికి శిక్షణ ఇవ్వగలమో అంతమందికి మాత్రమే అవకాశం కల్పిస్తామని ప్రకటనలో తెలిపారు. ఆసక్తిని కలిగిన అభ్యర్థులు దరఖాస్తుతో పాటు ధృవీకరణ పత్రాలు, ఆధార్ జిరాక్స్, పాస్‌పోర్టు సైజు ఫోటోలను జత చేసి, సింగరేణి ప్రధాన కార్యాలయం కొత్తగూడెలోని కమ్యూనికేషన్ విభాగంలో ఈ నెల 20లోగా అందజేయాలన్నారు.

## జూలూరుపాడు ఎస్సైగా రాణాప్రతాప్

*జూలూరుపాడు, జూలై 13 - ప్రభాతవార్త:*



జూలూరుపాడు ఎస్సైగా బానోత్ రాణా ప్రతాప్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఆయనకు జూలూరుపాడు కేటాయించడంతో బదిలీపై వచ్చిన ఆయన బాధ్యతలు చేపట్టారు. మండలంలో అక్రమ కార్యకలాపాలు చేసే వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ఉక్కుపాదం మోపుతానని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు, మీడియా మిత్రులు సహకరించాలని అన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్‌కు రావాలని, అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని తెలిపారు.

# డిప్లమో వర్సెస్ బిటెక్ ?

**ఆర్అండ్‌బి ఇంజనీర్ల మధ్య ప్రమోషన్ చిచ్చు**
**ఓ క్యాడర్ మంత్రులనే మభ్యపెడుతున్నదా**
**సిబ్బంది లేని బైఫరికేషన్ వ్యర్థమేనా**
**సిఎం టేబుల్‌పై ముఖ్యమైన ఫైల్**
**ప్రస్తుతానికి పెండింగ్‌లో పడిందా**



**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

రాష్ట్ర రహదారులు భవనాల శాఖలో రెండు ఇంజనీరింగ్ క్యాడర్‌ల మధ్య తీవ్ర మనస్పర్థలు పొడసూపి.,ఇది ముఖ్యమంత్రి పేషీలోనే ప్రధాన చర్చనీయాంశమైనట్లు ఆ శాఖ నుంచే లీకవుతున్నది. ప్రమోషన్ల అంశంలో పెద్ద ఎత్తున ఇంజనీర్ల మధ్యన బేదాభిప్రాయాలు భగ్గుమంటున్నాయట. డిప్లమో వర్సెస్ బిటెక్ గా ప్రఛ్చన్నయుద్ధం పతాకస్థాయికి చేరిందంటున్నారు. లోతుల్లోకి వెళ్ళి ఆరాతీస్తే అనేక ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

**బిటెక్ వర్సెస్ డిప్లమో**

డిప్లమో చేసి తొలుత వర్క్ ఇన్‌స్పెక్టర్లుగా చేరి కొన్నేళ్ళతరువాత "అసిస్టెంట్ ఇంజనీర్లు(ఎఈ)" గా హోదాపొందిన వారు ఈశాఖలో కొందరైతే., బిటెక్ అర్హతతో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా "అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఎఈఈ)" గా ఎంపికైన వారు మరికొంతమంది పనిచేస్తున్న విషయం తెలిసిందే. కాగా ఈ రెండు క్యాడర్‌ల మధ్య సహజంగానే మానసిక బేధాలున్నమాట కాదనలేనిది. విద్యార్హతల్లోని వ్యత్యాసమే ఇందుకు కారణమనేది బహిరంగ రహస్యం. ఈ స్పర్థ ఇలా కొనసాగుతుండగా, రెండు క్యాడర్‌ల మధ్యన ఇప్పుడు ప్రమోషన్ల వ్యవహారం మరింత కల్లోలానికి కారణమైందంటున్నారు. వాస్తవానికి ఈరెండు క్యాడర్‌లకు ఆర్అండ్‌బిలో ఒకేరకమైన ప్రాధాన్యతైతే లేదు. డిప్లమో హోల్డర్స్‌లో ఒకరికి డిఈఈ ప్రమోషన్ ఇస్తే.,బిటెక్ ఉద్యోగుల్లో ముగ్గురికి అవకాశం కల్పిస్తారు. అంటే 1:3 నిష్పత్తిలో అన్నమాట. వేతన స్కేళ్ళలోనూ ఈరెంటి మధ్యన తేడాలున్నాయి. డిప్లమోతో పోల్చినప్పుడు బిటెక్ ఎఈఈ లకు గరిష్ఠంగా 10 నుంచి 12వేల రూపాయలు అదనంగా ఉంటుంది. ఐతే క్షేత్రస్థాయిలో పని విషయంలో తమకే అనుభవం ఎక్కువని, కష్టపడి పనిచేసి తాము ఈరోజున ఒకస్థాయికి వచ్చాం కాబట్టి సాంకేతిక నిపుణతలోనూ అగ్రాసనమని డిప్లమో హోల్డర్లు అంటూ ఉంటారు. ఇదిలా కొనసాగుతున్న తరుణంలో ఇప్పుడు ఈరెండు విభాగాలకు ప్రభుత్వం ప్రమోషన్లు ఇవ్వాల్సి ఉన్నది. నిర్ణీత నిబంధనల ప్రకారం 1:3 నిష్పత్తిలో డిఈఈ ప్రమోషన్లు ఇచ్చేందుకు తమకు అభ్యంతరం లేదని, ఐతే దాన్ని పక్కనపెట్టి తమను తొక్కేసే కుట్ర జరుగుతున్నదని ఎఇ లు ఆందోళన పడుతున్నారు. పైసలు దండిగా ఉన్న వాళ్ళ కొందరు మంత్రుల స్థాయిలో సయితం పైరవీలు చేసి, తమ జాయినింగ్ తేదీల ఆధారంగా ఏవేవో సాకులు చూపించి, ప్రమోషన్లు రాకుండా తెరచాటు ప్రయత్నాలు సాగిస్తున్నారని కొందరు వాపోయారు. 2016లో డిప్లమో హోల్డర్లలోనూ చాలామందిని డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ చేసుకున్నారని గుర్తు చేస్తున్నారు. తమ హోదా తక్కువేమీ కాదని, రూల్స్‌కి అనుగుణంగానే ప్రమోషన్ లిస్ట్‌లు ఇవ్వాలని వారు కోరుతూ.,తప్పుల తడకలతో తయారైన ఫైల్ ముఖ్యమంత్రి టేబుల్‌పై ఆయన సంతకం కోసం ఎదురు చూస్తుండగా, ఇందులో ఏదో మతలబు ఉన్నదని ఆయన గ్రహించి దాన్ని ప్రస్తుతానికి పెండింగ్‌లో పెట్టారని పేరు వెల్లడించేందుకు ఇష్టపడని ఒక ఇంజనీర్ ప్రభాతవార్తకు చెప్పారు. అంతే కాకుండా సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్న పరిస్థితుల్లో ఇంతకుముందు చేపట్టిన బైఫరికేషన్ వల్ల నష్టాలు తప్ప ఏమాత్రం ప్రయోజనం లేదనే విమర్శలు పెరుగుతున్నాయి. దీనికితోడు రిటైర్‌మెంట్ దగ్గరగా ఉన్న వారిని, రిటైరైపోయిన వారిని కూడా ఉన్నతపోస్టుల్లో కొనసాగిస్తూ నిబంధనలను గాలికొదిలేస్తున్నారని, ఇది అనేక సమస్యలకు దారితీస్తున్నట్లుగుసగుసలు వినిపిస్తున్నాయి. నాలుగేసి సబ్‌డివిజన్లకు ఒక్కరే ఇంచార్జిలుగా పనిచేస్తున్నారని, దీనివల్ల సివిల్ పనుల పర్యవేక్షణ పడకేసిందనే విమర్శలు మాత్రం వాస్తవం. ఇందుకు అశ్వారావుపేటలో రూ.4కోట్లతో జాతీయ రహదారిపై నిర్మిస్తున్న డ్రెయినేజ్ పనుల్లోని అవకతవకలే నిలువెత్తు నిదర్శనం. కోల్‌కతా-ముంబై నేషనల్ హైవేమీద వేలాది భారీ వాహనాలు ప్రయాణిస్తాయి. అయినా రోడ్డుకి ఇరువైపులా హడావిడిగా ఏమాత్రం నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా కాంక్రీట్ పనులు నడిపేస్తున్నారు. కాగా అనేకచోట్ల జీరో లెవెల్స్ వద్ద కాంక్రీట్ బెడ్‌లు అంగుళం మందం కూడా లేకుండా ఏదో పెనంమీద రవ్వట్లు పోసినట్లు సిమెంట్‌నీళ్ళు చల్లి మమ అనిపించే ప్రయత్నం చేయగా, ప్రభాతవార్త ఈవిషయాన్ని బహిర్గతం చేసింది. దీంతో డిఈఈ శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. ఈ డ్రెయిన్ పనుల్లో అవకతవకలను ఆయన అంగీకరించారు. వాటరింగ్ లేదని, బెడ్‌లు ఈ విధంగా ఉండకూడదని, పైగా గోనెపట్టాలు కప్పకుండా నిర్లక్ష్యం వహించారని, ఎట్టిపరిస్థితుల్లోనూ నాణ్యతలేని చోట తిరిగి పని చేయిస్తామని ఆయనే స్వయంగా అన్నారంటే ఆర్అండ్‌బి దుస్థితి ఎలా ఉందో చెప్పక్కర్లేదు. పనులు జరుగుతున్నప్పుడు డీఇ ఒక్కరే అక్కడ ఉండి సూపర్‌వైజ్ చేయాల్సి వస్తున్నది. సిబ్బంది లేరు. గ్యాంగ్‌మెన్‌ల సాయంతో ఇంత ప్రధానమైన పనులు జరిపిస్తే అవెంత అందంగా ఉంటాయో మళ్ళీ చెప్పాలా. పైగా జాతీయ రహదారిమీద జరుగుతున్న ఈనిర్మాణాలకు ఢిల్లీ అనుమతులు ఉన్నాయా లేదా వాటి కథేమిటి అనేది ప్రభాతవార్త తదుపరి వ్యాసంలో స్పష్టం చేయనున్నది.

## జీవీమాల్‌లో ఆషాడం కేజీ సేల్‌కు యమ క్రేజ్

**- ఆడవారికే కాదు... మగవారి కోసం కూడా కేజీ సేల్స్**
**- కొనుగోలు చేసేందుకు బారులు తీరుతున్న ప్రజలు**

**చుంచుపల్లి, జూలై 13 – ప్రభాతవార్త:**

ఆషాడం కేజీ సేల్ సందడి మొదలైంది... మన విద్యానగర్‌కాలనీలోని జీవీమాల్‌లో ఆషాడం కేజీ సేల్‌కు యమ క్రేజ్ పెరుగుతోంది. 'అందరూ హలో...హలో.. కిలో... కిలో...' అంటూ పరుగులు తీస్తున్నారు. ఆషాడమాసంలో ఆడవారి కోసం మాత్రమే కేజీ సేల్స్ పెట్టడం మనం ఇప్పటి వరకు చూస్తున్నాం.. వింటున్నాం... కానీ జీవి మాల్ సరికొత్తగా, ఎవరూ ఇప్పటి వరకు సాహసించని రీతిలో మగవారి కోసం కూడా కేజీ సేల్‌ను ప్రవేశపెట్టింది. దీంతో కుటుంబ సమేతంగా షాపింగ్‌మాల్‌కు వచ్చి దుస్తులు కొనుగోలు చేసుకుంటున్నారు. ఒకటా రెండా వందల రకాల వెరైటీలు, వందల రకాల కలర్స్, డిజైన్లు... అసలు ఏది కొనాలో కూడా అర్థంకాక తికమకపడుతున్నామని కొనుగోలు దారులు చెప్తున్నారు. గంటల తరబడి షాపింగ్‌మాల్‌లో ఉన్నా కానీ చుట్టూ ఉన్న డిజైన్లు, కలర్స్, వెరైటీలను చూసి మతి పోతుందని, పెద్ద పెద్ద పట్టణాలు, మహానగరాల్లో ఉండే డిజైన్లను సైతం తమకోసం తెప్పించి కేజీ సేల్స్ గా విక్రయించడం బాగుందని జీవీమాల్ యాజమాన్యాన్ని ప్రతీ ఒక్కరూ అభినందించక తప్పడం లేదు. షాపింగ్‌మాల్‌కు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు




యాజమాన్యం అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. కేజీసేల్స్ కావడంతో అది కూడా ఆషాడ మాసం కావడంతో అందరూ జీవీ మాల్‌వైపు అడుగులు వేస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యతతో కూడిన దుస్తులు అందిస్తుండటంతో అందరి మనస్సులు దోచుకుంటోంది మన జీవిమాల్.




## ఎస్టీల అభివృద్ధికి కృషి చేయాలి : ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్

**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై13 – ప్రభాతవార్త:**

షెడ్యూల్ తెగల (ఎస్టీ) అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, జిల్లా అధికారులతో ఆయన సమావేశమయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో ఎస్టీల అభివృద్ధి, సంక్షేమానికి చేపడుతున్న చర్యలను వివరించారు. అనంతరం కమిషన్ సభ్యుడు మాట్లాడుతు ఎస్టీల సాంఘీక, ఆర్థిక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. సంక్షేమ పథకాలు అందరికి అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఆర్థిక అభివృద్ధికి దోహదపడాలన్నారు. అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కారించాలన్నారు. జిల్లాలోని మైనింగ్ ఒప్పందాల వివరాలను అందించాలన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునే విద్యార్థుల హాజరుశాతాన్ని పరిశీలించారు. విద్యార్థుల ఉన్నతికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజ్, వివిధ శాఖల అధికారులు తానాజీ, మనెమ్మ, చంద్రమౌళి, శ్రీనివాసరావు, మధు, అనసూయ, ఇందిరా, రుక్మిణి, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో ప్రముఖులు


**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శనివారం జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఛీఫ్ సెక్రటరి క్రిష్ణరావు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మర్యాదపూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భం గా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహా లడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేగేశ్న రవీంద్రరాజు, పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా ఉన్నారు.

## గ్రామాలలో పర్యటించిన మెడికల్ ఆఫీసర్ డా.శ్రీధర్

**చర్ల, ప్రభాతవార్త :**



చర్ల మండలంలోని పలు గ్రామాలలో శనివారం మెడికల్ ఆఫీసర్ డా.శ్రీధర్ విస్తృతంగా సందర్శించారు. రామానుజపురం, సుందరయ్యకాలనీ, రాజుపేట, లక్ష్మీకాలనీ, గొంపల్లి గ్రామాలను సందర్శించి జ్వరంతో బాధపడుతున్న వారిని పరిశీలించి వారికి తగు సూచనలు అందించడం జరిగింది. ఇంటి పరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షపు నీరు ఆగకుండా చూసుకోవాలని, గవర్నమెంట్ హాస్పిటల్‌లో చక్కటి వైద్యం ఉంచి గనుక గవర్నమెంట్ హాస్పిటల్‌ను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌ను సందర్శించి అక్కడ అడ్మిట్ అయ్యి ఉన్న పేషెంట్లను సందర్శించి వారికి తగు సూచనలు, సలహాలు అందించారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# నిబద్ధతకు మారుపేరు రామలింగయ్య....

## రామలింగయ్య సంస్మరణ సభలో తమ్మినేని....

*చింతకాని,జూలై 13, ప్రభాతవార్త :*

పోరాట యోధుడు నిబద్ధతకు నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచి తన జీవితాంతం పేదల జీవితాలలో వెలుగు నింపేందుకు పోరాడిన వ్యక్తి మాదినేని రామలంగయ్యని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కొనియాడారు. మండల పరిదిలోని కోదుమూరులో రామలంగయ్య సంస్మరణ సభ సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. తొలుత రామలింగయ్య చిత్రపటానిఇక తమ్మినేని వీరభద్రం సీపీఎం రాష్ట్ర కార్యదర్శివరగన సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జూలకంటి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు నల్లమల నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రామలంగయ్య కుమారుడు తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, సీపీఎం మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంస్మరణ సభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ....రామలింగయ్య బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటూ ప్రజా పోరాటాలు నిర్వహించాలన్నారు. కొదుమూరు గ్రామంలో పార్టీ కోసం ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నిబద్ధతగా నిలబడిన మహానుభావుడు అన్నారు. సీపీఎంలో ఉన్నప్పుడు అనేక బెదిరింపులు వచ్చినప్పటికి ఆ బెదిరింపులకు భయపడకుండా పార్టీ అభివృద్ధి కోసం నిలబడి పోరాటాలు చేసి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయాడన్నారు. రామలింగయ్య తన ఇంటిని పార్టీ కార్యాలయంగా మార్చి పార్టీ అభివృద్ధిలో విశేషమైన పాత్ర నిర్వహించారన్నారు. కోదుమూరు సర్పంచ్‌గా



పనిచేసిన సమయంలో చుట్టుపక్కల గ్రామాలలో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేశాడన్నారు. ఈ రోజులలో చనిపోయే వరకు కమ్యూనిస్టు పార్టీలో నిలబడటం గొప్ప పరిణామన్నారు. రామలింగయ్యను ఆదర్శంగా తీసుకొని ప్రజా పోరాటాలు నిర్వహించాలని అపర్పుడే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. రామలింగయ్య లాంటి వ్యక్తులు కమ్యూనిస్టులో అరుదు9గా ఉంటానని, అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని యువతీ యువకులు ప్రజాపోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. రామలింగయ్య కుమారుడు మాదినేని రమేష్ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులుగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడిగా పని చేస్తున్నారన్నారు. రామలింగయ్య పెట్టుబడి దారి సమాజంలో కూడా ఆదర్శంత జీవితాన్ని గడిపారన్నారు.

– విలువలకు ప్రాధాన్యతమిచ్చిన వ్యక్తి రామలింగయ్య.... : రంగారెడ్డి పోతినేని

మాదినేని రామలింగయ్య విలువలకు అత్యధిక ప్రాధ్యానతనిచ్చిన వ్యక్తి అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్‌రావు, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. రామలింగయ్య సంస్మరణ సభలో వారు మాట్లాడుతూ... పేద ప్రజలకు రామలింగయ్య ఎనలేని సేవ చేశారని కొనియాడారు. నిజాయితీగా రాజకీయాలు చేసిన వ్యక్తి అన్నారు. ఎర్రజెండా మార్గాన్ని ఎంచుకొని ఆ మార్గంలోనే చనిపోయేంతవరకు ఉన్నారన్నారు. దోపిడీ లేని సమాజం కమ్యూనిస్టు పార్టీ వల్లే సాద్యమని నమ్మి ఆ పార్టీలో పని చేసిన మహనీయుడు అన్నారు. కార్పొరేట్ రాజకీయాలకు ప్రత్యామ్నాయ రాజకీయాలు కమ్యూనిజమేనని నిమ్మిన వ్యక్తి అన్నారు. ఎన్నటికీ కమ్యూనిస్టు రాజకీయాలే దేశానికే శరణమని, నమ్మిన వ్యక్తి రామలింగయ్య అన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేసేఊ బూర్జువా రాజకీయ పార్టీలను ఆయన నమ్మలేదన్నారు. బూర్జువా పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక రకంగా అధికారంలోకి రాకముందు ఒక రకంగా బూర్జువా పార్టీల నాయకులు వ్యవహరిస్తారని విమర్శించారు. రామలింగయ్య త్యాగాలు మరువలేనవని, ఆయన మార్గంలో మనమందరం నడవాలని పిలుపునిచ్చారు. ఆయన వారసత్వంతో ప్రజా పోరాటాల నిర్వహించాలని కోరారు. ఈ సంస్మరణ సభలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పీ సాగర్, సీపీఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి వరగ్గ సభ్యులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య, రైతు సంగం రాష్ట్ర నాయకులు చంద్రారెడ్డి, జంగారెడ్డిలు మాట్లాడారు. ఈ సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, సీపీఎం రాష్ట్ర నాయకులు మన్నేపల్లి సుబ్బారావు, సీపీఐ నాయకులు జమ్ముల జితేందర్‌రెడ్డి, సీపీఎం నాయకులు వత్సవాయి జానకిరాములు, రాచబంటి రాము, రామలింగయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



*బోనకల్, జులై 13, ప్రభాతవార్త*

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆళ్లపాడు జడ్‌పిఎస్ స్కూల్‌లో మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయ వృత్తిని నమ్ముకుని ఎంతోమంది విద్యార్థులకు వారి ఆత్మవిశ్వాసం నింపి నేటి బాలురే రేపటి పౌరులుగా తీర్చి దిద్దిన ఉపాధ్యాయులను ఆళ్లపాడు గ్రామంలో విద్యను అందించి బదిలీపై వెళ్లుతున్న వారిని గౌరవిస్తూ వారి సేవలను గుర్తు చేశారు. నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిన వారికి సన్మానం నిర్వహించారు. హెచ్‌ఎం శ్రీలత మాట్లాడుతూ బదిలీపై వెళ్లుతున్న ఉపాధ్యాయుల కృషిని గుర్తు చేశారు. సన్మాన గ్రహీతలు రావినూతల రమేష్, పిఈటి మాధవరావు, శ్రీనివాసరావు, శ్రీదేవి, సుభానిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి మాజీ ఛైర్మన్ బండి పుల్లయ్య, సామాజిక కార్యకర్త మరీదు బరకయ్య, అమ్మ కమిటీ ఛైర్మన్ నాగలక్ష్మి, పాల్గొన్నారు.

## బాలికల కోసం ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలి....



*ఎర్రుపాలెం, జూలై 13, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాలికలకు అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని చక్కగా చదువుతూ అత్యున్నత స్థాయిలో రాణిస్తూ దేశాభివృద్ధిలో కీలకం కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్‌శర్మ శనివారం సూచించారు. ఈ సందర్భంగా ఉదయం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెంలోని కేజీబీవీని సందర్శించిన డీఈవో సోమశేఖర్‌శర్మ కేజీబీవీ విద్యార్థినులకు గణితం, పిజిక్స్ పాఠాలను బోధించారు. ప్రస్తుత పోటీ ప్రపంచం రాణించాలంటే ఫిజిక్స్ గణితాలపై చక్కని పట్టు సాదించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల ఉపాద్యాయులు ఎస్‌వోలతో మాట్లాడి పాఠశాల సౌకర్యాలు గురించి తెలుసుకున్నారు. పాఠశాలలో అవకాశం ఉన్న మేరకు కూరగాయలు పండ్ల మొక్కలను నాటాలని సూచించారు. పాఠశాలలో అధనంగా ఉన్న ఫర్నిచర్‌ను అవసరమైన పాఠశాలకు తరలించాలని ఎస్ఓకు సూచించారు. పాఠశాల రసివిల్ కాంట్రాక్టర్‌తో 3రోజుల్లో గా పెండింగ్ పనులన్నీ పూర్తి చేచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారులతో పాటు మండల విద్యాశాఖాధికారి వై ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రామారావును పరామర్శించిన పోటు



*మధిరరూరల్, జూలై 13, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మల్లారం గ్రామంలో కిడ్నీ సమస్యతో బాధపడుతున్న సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి మందడపు రామారావును ఆపార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యుడు జమ్ముల జితేందర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. రామారావు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, ఏనుగు వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, ఏఐఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి చావా మురళీకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు సట్టు అశోక్, కర్నాటి కోటేశ్వరరావు, నరేంద్రసాయి పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు గ్రామ వాసి కూరపాటి సుజాతకు అరుదైన గౌరవం

### హైకోర్టులో ప్రాతినిధ్యం వహించేందుకు ప్రభుత్వ ప్లీడర్‌గా నియామకం

*చింతకాని, జూలై 13, ప్రభాతవార్త :*



ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామవాసి కూరపాటి సుజాతకు అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాదులో నివాసం ఉంటున్న చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామవాసి కూరపాటి సుజాతను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున హైకోర్టులో ప్రాతినిధ్యం వహించేందుకు 19మందిని హైకోర్టు ప్రభుత్వ ప్లీడర్‌గా నియమిస్తూ ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి ఆర్ తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. వారిలో ప్రొద్దుటూరు గ్రామవాసి కూరపాటి సుజాత ఒకరు... ఆమె విద్యాభ్యాసం 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు ప్రొదుద్టఊరు ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి నాగులవంచ ప్రాథమికోన్నత పాఠశాలలో 9, 10వ తరగతులు ఖమ్మం పట్టణంలోని గర్ల్ష్ హైస్కూల్‌లో, ఇంటర్ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల, హైదరాబాద్, డిగ్రీ అంబేద్కర్ కళాశాల భాగ్ లింగాలపల్లి, ఎల్‌ఎల్‌బి పాణనీయలా కాలేజ్ హైదరాబాదు నందు పూర్తి చేశారు. 1995లో ఎల్ఎల్‌బి పూర్తి చేసి 1996వ సంవత్సరంలో హైకోర్టులో న్యాయవాధిగా వృత్తిని ప్రారంభించారు. పలు కేసుల పరిష్కారంలో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారు. కూరపాటి సుజాత హైకోర్టులో ప్రాతినిద్యం వహించేందుకు ప్లీడర్‌గా నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

*బోనకల్, జులై 13, ప్రభాతవార్త*

బోనకల్‌లో చేపల వేటకు వెళ్లిన వ్యక్తి నీట మునిగి మృతి చెందడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళ్లితే.. బోనకల్‌కు చెందిన మరీదు లక్ష్మణ్ (43) బోనకల్ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్‌గా పని చేస్తున్నాడు. శనివారం సెలవు కావడంతో చేపల వేటకు వెళ్లాడు రైల్వే ట్రాక్ పక్కనే ఉన్నకుంటలోకి వలతో దిగాడు. లోపల లోతు ఎక్కువగా ఉండడంతో నీట మునిగాడు. దగ్గరలో ఉన్న కొందరు నీటి దూకి బయటకు తీశారు. కాని అప్పటికే అతను మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పంచాయతీ ప్రత్యేకాదికారి, తహసీల్దార్ పున్నం చందర్ పంచాయతీ తరుపున మృతుని కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సాయం అందించారు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# సీతారామ ప్రాజెక్టు నీటిని ఏజెన్నీ ప్రాంతాలకు అందించాలి



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** ఇల్లెందు ఏజెన్నీ ప్రాంతంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు గోదావరి నీటిని సాగుకు అందించేందుకు పాతడిజైన్ ప్రకారం సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటిని అందించాలని అఖిలపక్ష సమన్వయకమిటీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు ఏపూరి బ్రహ్మం, గుమ్మడి నర్సయ్య, ఎస్.ఏ.నభి, సిలివేరు సత్యనారాయణ తదితర నాయకులు మాట్లాడుతూ సిఎంగా వైస్.రాజశేఖర్‌రెడ్డి దుమ్ముగూడం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి ఈ ప్రాంతానికి పైప్‌లైన్ ద్వారా నీటిని అందించేందుకు శ్రీకారం చుట్టారని అది మధ్యలోనే ఆగిపోయిందని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించాక కేసీఆర్ 2015లో రోళ్లపాడు వద్ద సీతారామ ప్రాజెక్టు పేరుతో శంకుస్థాపన చేశారని దీంతో ఇల్లెందు ఏజెన్నీ ప్రాంతంలోని ప్రతి ఎకరాకు సాగునీటిని అందించి రెండు పంటలు పండేలా సశ్యశ్యామలం అవుతుందని ఏజెన్నీ ప్రజలు భావించిన నేపథ్యంలో నేడు గిరిజన ప్రాంత రైతాంగాన్ని మోసం చేస్తూ ఖమ్మం జిల్లాలోని పాలేరు ప్రాంతం ద్వారా నీటని కృష్ణా డెల్టాలోకి వెళ్లే విధంగా రీడిజైన్ చేపట్టి ఈ ప్రాంత గిరిజన రైతుల పొట్టలు కొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్టు రీడిజైన్ పద్ధతిలో కాకుండా పతపద్ధతిలోనే ఇల్లెందు నియోజవర్గ ప్రాంతంలో గోదావరి నీటిని మళ్లించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై త్వరలోనే అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో త్వరలో సీఎం రేవంత్‌రెడ్డిని కలవనున్నామని తెలిపారు. ఏజెన్నీ ప్రాంతమైన ఇల్లెందు నియోజకవర్గంలో సరైన నీటి వనరులు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా రీడిజైన్‌ను నిలిపివేసి పాతడిజైన్ ద్వారా సీతారామ ప్రాజెక్టును కొనసాగించాలని లేని పక్షంలో ఈ ప్రాంత రైతాంగతంతో కలిసి ఆందోళణలు ఉధృతం చేస్తామని తెలిపారు.

# దుకాణాల ఆదాయంను మెయిన్‌రోడ్ పాఠశాలకే కేటాయించాలి



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఇల్లెందు పట్టణంలోని మెయిన్ రోడ్ ప్రభుత్వ పాఠశాల స్థలంలో మున్సిపల్ అధికారులు నిర్మించిన కాంప్లెక్స్ దుఖాణాల ఆదాయాన్ని పాఠశాలకే కేటాయించాలని విద్యార్థి సంఘంల నాయకులు పృథ్వీ, ఉమ్మగాని హరీశ్, భయ్యా అభిమన్యు, గణేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పాఠశాల స్థలంలో నిర్మించిన దుఖాణాల ఆదాయంను పాఠశాలకు చెల్లించకుండా మున్సిపాలిటీకి మళ్లించడం సరికాదని అన్నారు. కాంప్లెక్స్ నిర్మాణాలకు వ్యాపారవర్గాల ద్వారా నిదులను సమకూర్చుకుని సుమారు 40దుఖాణాలను నిర్మించారని వాటి ద్వారా ఒక్కో దుఖాణానికి నెలకు రూ.1500 చొప్పున రూ.60వేలు ఆదాయం సమకూరుతుందన్నారు. కాంప్లెక్స్ నిర్మాణంల సమయంలో విద్యార్థుల ఆటస్థలానికి కేటాయంచాలని తాము ఆందోళనలు చేపట్టిన ఆర్థిక, రాజకీయ అంగబలంతో నాడు నిర్మాణాలు చేపట్టారని ఆదాయాన్ని పాఠశాల అభివృద్ధికి కేటాయిస్తామని హామీ ఇచ్చి నేడు ఆదాయం మొత్తాన్ని మున్సిపాలిటీనే తీసుకుంటుందని ఈ ఆదాయం ఎవరి స్వప్రయోజనాలకు వినియోస్తున్నారో తెలపాలని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నత విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాల స్థలంలో నిర్మించిన కాంప్లెక్స్ ఆదాయాన్ని పాఠశాల అభివృద్ధికి కేటయించాలని డిమాండ్ చేశారు. వెంటనే పాఠశాల కమిటీని ఏర్పాటు చేసి వచ్చిన ఆదాయాన్ని కమిటీ ద్వారా పారదర్శకంగా ఖర్చు చేయాలని పేర్కొన్నారు.

# గ్రామీణ వైద్యులపై ఐఎంఏ దాడులను ఆపాలి



**గుండాల, ప్రభాతవార్త:** గుండాల మండలంలోని ఆర్ఎంపీ, పిఎంపీ వైద్యులపై ఐఎంఎ దాడులను నిలువరించాలని కోరుతూ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్ మంత్రి సీతక్కను శనివారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు గత 30సంవత్సరాలుగా గ్రామీణ, పీఎంపీ వైద్యులుగా నిత్యం గిరిజనులతోనే సావాసం చేస్తూ ప్రాథమిక చికిత్సలను అందిస్తున్నామని అన్నారు. చాలీ చాలని వేతనాలతో గిరిజనులకు వైద్యం అందిస్తూ వారికి చేదోడువాదుగా నిలుస్తున్నామని ఈ తరుణంలో ఐఎంఎ దాడులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే ఈ దాడులను నిలిపే విధంగా మంత్రిగా చొరవ చూడాలని కోరారు. స్పందించిన మంత్రి ఆరోగ్య శాఖ మంత్రిని కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా వైస్‌రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఆర్ఎంపీలకు ఆర్ఎంపీలకు ఇచ్చిన ట్రైనింగ్‌ను పూర్తి చేసి ధృవీకరణ పత్రాలను అందించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గొల్లపల్లి రమేశ్; నవీన్, సోలం సతీశ్, రాంబాబు, రాము, రాములు, సత్యం భాస్కర్ మహమూద్, నారాయణ, నాగరాజు, రాంబాబు, బాలు, విజయ్, నిర్మల తధితరులు పాల్గొన్నారు.

# ఏరియాలో వాహన నిర్వహణకు టెండర్ ఆహ్వానం



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే ఉపరితలగనిలో అద్దె వాహన నిర్వహణకు 2 బొలేరో జీప్‌వాహనాలు మరియు ఏరియా వైద్యశా లలో ఒక అంబులెన్స్ కొరకు టెండర్ కోరడమై నదని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. ఈ టెండర్‌కు ఆగస్టు 4వ తేదీ సాయంత్రం 4:30వరకు దరఖాస్తులు సీకరించనున్నట్లు తెలిపారు. ఈ టెండర్‌లో పాల్గొనుటకు రూ.590ని జీఎం కార్యాలయంలోని ఫైనాన్స్ కార్యాలయం నందు చెల్లించి ఫారంను తీసుకోవాలని సూచించారు. టెండర్‌లో పాల్గొన దలచిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. క్రమ సంఖ్య వాహన రకం వాహనా ఖాళీల సంఖ్య నెలవారీ కిలోమీటర్లు రోజుకు కేటాయించిన వాహన గంటలు కాలపరిమితి కేటాయించిన గనులు విభాగాల వివరాలు ఏసీ నాన్ ఏసీ 2డబ్ల్యూడి బొలేరో జీప్, 1ప్లెస్1 వెయ్యినుంచి రెండు వేలు కిలోమీటర్లు 12గంటలు 3సంవత్సరాల, జేకే ఉపరితలగని నందు, 1వెయ్యి కిలోమీటర్లు 24గంటలు 5సంవత్సరాలు ఏరియా ఆస్పిటల్ వాహన టెండర్, నాన్ ఏ.సీ అంబులెన్స్ వాహన టెండర్ దరఖాస్తు లకు అర్హులు కావున ఈ టెండర్‌లో పాల్గొంటలకు ఏరియాలోని ఓసీ ప్రభావిత ప్రాంత ప్రజలు, మాజీ కార్మిక ఉద్యోగుల నిరుద్యోగ పిల్లలు, ఓసీ ప్రభావిత నిరుద్యోగ యువత అర్హులని తెలిపారు. పూర్తి వివరాలకు పర్సేజ్ విభాగంలో సంప్రదించాలని తెలిపారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఇల్లెందు ఏరియాలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** నేడు ఇల్లెందు సబ్‌స్టేషన్ నందు విద్యుత్తు మరమ్మత్తులు నిర్వహించనున్నట్లు ఇల్లెందు విద్యుత్తు ఏఈ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆదిఆరం ఉదయం 8గంటల నుంచి 12గంటల వరకు ఇల్లెందు మండలంలోని సుభాషన్‌నగర్, నిర్వాసిత కాలనీ, కళాంజలి టాకీస్ నుంచి బుగ్గవాగ వంతెన వరకు, సుదిమళ్ల, పూబెల్లి, బొజ్జాయిగూడెం, రాఘబోయన గూడెం, రొంపేడు, మొండితోగు, మిట్టపల్లి, పూసపెల్లి ప్రాంతాలలో విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు, వ్యాపారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్తు శాఖకు సహకరించాలని పేర్కొన్నారు.

# వాగు ఉధృతంగా ప్రవహించే సమయంలో జాగ్రత్తలు పాటించాలి



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** వాగుల ఉధృతంగా ప్రవహించే సమయంలో ప్రమాదకర రోడ్లను ప్రజలు సాహసం చేసి దాటే ప్రయత్నం చేయరాదని ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను అన్నారు. శనివారం శెట్టిపల్లి వాగును ఆయన సందర్శించారు. అక్కడి ప్రజలతో ఆయన మాట్లాడుతూ వాగుపై నీరు ప్రవహించే సమయంలో రోడ్డు దాటడం ప్రమాదకరమని తెలిపారు. పోలీసులు, అధికారుల సలహాలు సూచనలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వాగులో ఏపుగా పెరిగిన చెట్లను గ్రామస్తుల సహకారంతో తొలగించి వాగు ప్రవాహంకు అడ్డును తొలగింపచేశారు. ఈ కార్యక్రమంలో గుండాల సిఐ రవిందర్, ఎస్సై కొమరారం సోమేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పోరేషన్ ఛైర్మెన్లను కలిసిన డాక్టర.రవి



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మెన్ పొదెం వీరయ్యను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్టీ సెల్ ఛైర్మెన్ డాక్టర్ రవి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంను అందజేసి శుభాకాంక్షలను అందజేశారు. అంతే కాకుండా నూతనంగా బాధ్యతలను చేపట్టిన వేర్ హౌస్ కార్పోరేషన్ ఛైర్మెన్ శ్రీరాయల నాగేశ్వర్‌రావు, ట్రైకార్ ఛైర్మెన్ శ్రీ బెల్లయ్య నాయక్, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ ప్రీతంను కలిసి శాలువాలు, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలను తెలియజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులకు గుర్తింపు నివ్వాలని కోరారు. ఇల్లెందు నియోజవర్గ అభివృద్ధికి కార్పోరేషన్ ఛైర్మెన్‌లు కృషి చేయాలని ఈ సందర్భంగా వారిని కోరినట్లు తెలిపారు.

# విజయవాడ - భద్రాచలం రోడ్డు ప్యాసింజర్ పునరుద్ధరణ

## ఫలించిన నారాయణ కృషి

కారేపల్లి, జూలై 13, ప్రభాతవార్త :

కారేపల్లి జంక్షన్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తురక నారాయణ కృషి ఎట్టకేలకు ఫలించింది. కారేపల్లి రైల్వే స్టేషన్ ద్వారా నడిచే రైళ్ళను పునరుద్ధరించాలని తురక నారాయణ పలుమార్లు రైల్వే అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ క్రమంలో ఇటీవల ఖమ్మం పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేసిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోదరావు దృష్టికి రైల్వే సమస్యలను ప్రత్యేకంగా తీసుకొని వెళ్ళారు. దీనిపై ఎన్నికల సమయంలోనే సానుకూలంగా స్పందించిన వినోద్‌రావు రైల్వే సమస్యలను పరిష్కరించే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ



సందర్భంగా తురక నారాయణ కారేపల్లి స్టేషన్ ద్వారా గతంలో ప్రయాణించిన రైళ్ళన్నీ తిరిగి పునరుద్ధరించాలని, రిజర్వేషన్ కౌంటర్ ప్రారంభించాలని, భద్రాచలం పుణ్యక్షేత్రానికి అనుసంధానించే విధంగా రైళ్ళను నడపాలని వినోదరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలను భారతీయ జనతా పార్టీ ప్రజా ప్రతినిధుల సహకారంతో తాండ్ర వినోదరావు రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళగా స్పందించిన రైల్వే శాఖ గతంలో ఈ మార్గం గుండా ప్రయాణించిన విజయవాడ - భద్రాచలం రోడ్డు రైలును తురక నారాయణ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు జెండాలు ఊపి ప్రారంభించారు. అనంతరం రైలు పునరుద్ధరణకు కృషి చేసిన ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన తాండ్ర వినోదరావుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వడ్డే తిరుపతిరావు, మేకల మల్లేష్, మాన్సింగ్, తురక రవి, పెద్దమ్మ, శ్రీకాంత్, తురక రాజా, గంగరబోయిన విక్రం, బానోత్ రానా, బొళ్ళ అశోక్, తురక కోటి, గ్రామస్తులు గొడుగు నాగేశ్వరరావు, కాసగాని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో 108 వాహనం ఏర్పాటు

కారేపల్లి, జూలై 13, ప్రభాతవార్త :

స్థానిక ప్రజల అవసరాలను గుర్తించిన వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ చొరవతో సింగరేణి మండల ప్రజలకు అందుబాటులో 108 వాహనాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న మండల వాసులకు దీర్ఘకాల సమస్య పరిష్కరించినట్లయింది. వైరా ఎమ్మెల్యే బానోత్ రాందాస్ నాయక్ చొరవతో సీఎస్ఆర్ నిదుల ద్వారా మంజూరు చేయించారు. ఈ సందర్భంగా మండల నాయకులు, ప్రజలు ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.... ఎన్నో ఏండ్లుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అత్యవసర పరిస్థితుల్లో వాహన సదుపాయం అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు. అర్ధరాత్రి ఆపద సమయంలో ఖమ్మం నుండి వచ్చి 108లో బాధితులను తీసుకెళ్లే తప్ప వేరొక ప్రత్యామ్నాయం లేకపోయింది. గత ప్రభుత్వ పాలనలో ఎన్నోసార్లు మొరపెట్టుకున్న కామేపల్లి-కారేపల్లికి ఒక 108వాహనాన్ని తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పూర్తి స్థాయిలో కారేపల్లి ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో లేకపోవడంతో గర్భిణీలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు. సింగరేణి మండల ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి తప్పకుండా ఆరోగ్య కేంద్రానికి 108 వాహనం అవసరమని సీఎస్ఆర్ నిధుల ద్వారా మంజూరు చేయించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. అలాగే 30పడకల ఆస్పత్రి అప్‌గ్రేడ్ చేయడం కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యలపై త్వరితగతిన స్పందిస్తూ తన వద్దకు వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యేకి ప్రజల మన్ననలు, ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## గ్రామ పెద్దమనిషిపై దాడి....

కారేపల్లి, జూలై 13, ప్రభాతవార్త :



పంచాయితీలో జరిగిన వివరాలను తెలిపేందుకు వచ్చిన గ్రామ పెద్దమనిషిపై దాడి చేసిన సంఘటన సింగరేణి మండలంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... మండలంలోని మాణిక్యారం గ్రామ పంచాయితీ పరిధిలోని వ్యవసాయ భూమి దారి నేపథ్యంలో గత 5రోజులుగా 2వర్గాలు ఫిర్యాదులు చేసుకోగా పెద్ద మనుషుల సమక్షంలో గ్రామంలోనే పంచాయితీ నిర్వహించుకుని సమస్యను కొలిక్కి తీసుకొని వచ్చారు. ఈ విషయాన్ని కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో తెలిపేందుకు వచ్చిన నేపథ్యంలో శుక్రవారం రాత్రి పంచాయితీ గ్రామ పెద్దమనిషిగా వచ్చిన భూక్యా బాలు పై అక్కడే ఉన్న శంకర్, వెంకటేష్, ఆనంద్‌లు అనే వ్యక్తులు ఆకస్మికంగా నెట్టివేస్తూ దాడి చేశారు. ఇది గమనించిన గ్రామస్తులు వారిని ఆపి మందలించారు. ఈ ఘటనపై బాలు కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

## సైబర్ నేరస్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...
## బాధితులు 1930కి తక్షణమే కాల్ చేయండి....



కారేపల్లి, జూలై 13, ప్రభాతవార్త :

సైబర్ నేరస్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కారేపల్లి ఎస్సై ఎన్ రాజారాం శనివారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... కంటికి కనిపించని దొంగలు ఎక్కువై పోయారని మానసికంగా వేధించి... వర్చువల్లా బాధించి , ఆర్థికంగా నట్టేట ముంచే మోసగాళ్ళు మన చుట్టూ ఉన్నారన్నారు. కాబట్టే క్షణక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్ళకు ముక్కుతాడు వేయడానికి అవగాహనే ఆయుధం. నేరం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే మరింత నష్టం వాటిల్లకుండా ఆరికట్టవచ్చన్నారు. సైబర్ నేరాల అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింకలను క్లిక్ చేస్తే మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ళ చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. మాదర ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, పోక్సో కేసుల పర్యవసానాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, రైతులు భూమిని తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే సమయంలో మోసపోకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చోరీకి గురైన పంట పొలాల్లో మోటార్

పెనుబల్లి, జులై 13, ప్రభాతవార్త

మండల పరిధిలోని భవన్నపాలెం గ్రామ శివారులో గల పంట పొలాల్లో రైతులు అమర్చిన మోటార్‌ను గుర్తు తెలియని దొంగలు పగలగొట్టి అందులో ఉన్న కాపర్‌ను దొంగిలించారని ఎతఃం గద్దె రవితేజ శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యే దంపతులకు కృతజ్ఞతలు

### - మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ అధ్యక్షులు శీలం

కల్లూరు, జులై 13, ప్రభాతవార్త



నాడు, నేడు ఆ కుటుంబం పేదల పక్షమేనని, ప్రజల మనిషి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి. హైద్రాబాద్ పర్యటనలో ఉన్న సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి క్షణ, క్షణం నియోజకవర్గ అభివృద్ధికే కేటాయించారని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి, పొన్నం, దనసరి సీతక్క తదితరులను కలిసి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ కాలుకు బలపం కట్టుకుని తిరుగుతున్నారని, సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే దంపతులు పడుతున్న తపన మాటల్లో చెప్పలేనిదన్నారు. అన్ని రంగాల్లో సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పయనింపజేసి సత్తా మట్టా కుటుంబానికి ఉందని, ప్రజాక్షేత్రంలో నాడు, నేడు వారు పేదల పక్షమేనని, పేదలకు సహాయం అందించడంలో వారికి సాటి మరెవరూలేరన్నారు.

## చేపల వ్యర్థాలు సాగర్ కాలువలో పడేయటం వలన ఇబ్బందులు పడుతున్న ప్రజలు

కల్లూరు, జులై 13, ప్రభాతవార్త



చేపల వ్యర్థాలు కవర్లలో నింపి సాగర్ కాలువలో పడేయటం వలన పరిసర ప్రాంత ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. దీని వలన దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తూ విష జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని ప్రజలు అంటున్నారు. ఈ విషయమై ఎన్ని సార్లు గ్రూప్‌లో పెట్టినా, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## లోవోల్టేజ్ సమస్యకు పరిష్కారం



చింతకాని ప్రభాతవార్త :

మండల పరిధిలో నేరడ గ్రామంలో 2,3వ వార్డులో కరెంట్ లోవోల్టేజ్ రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గ్రామ మాజీ ఉపసర్పంచ్ దూసరి గోపాలరావు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకుపోగా స్పందించిన మల్లుభట్టి విక్రమార్క కరెంట్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో శనివారం కరెంట్ ఏడీ తిలక్, ఏఈ సిహెచ్ వెంకన్న దగ్గర నుండి25కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారు. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన గోపాలరావును స్థానిక వార్డు ప్రజలు అభినందించారు. షేక్ దస్తగిరి, మట్టా వెంకటూరావు, మట్టా నరసింహారావు, సాయికుమార్, మధు, రాంబాబు, వీదిబాబు, లైన్ ఇన్స్పెక్టర్ షేక్ షరీఫ్ తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

పెనుబల్లి, జులై 13, ప్రభాతవార్త

మండల పరిధిలోని రఘునాథగూడెంకు చెందిన మట్టా రాఘవులు తన స్కూటీపై తాళ్ళపెంట గ్రామం వచ్చి తిరిగి స్వగ్రామం వెళుతుండగా శుక్రవారం సాయంత్రం టేకులపల్లి గ్రామం వద్ద రోడ్డు ఎక్కుతుండగా సత్తుపల్లి వైపు నుండి కల్లూరు వైపు వెళుతున్న కంటైనర్ లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలు కాగా హైద్రాబాద్‌లో ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతిచెందడంతో మృతుడి కుమార్తె స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కామేపల్లి మండలంలో సమస్యలను పరిష్కరించండి...

### ఎమ్మెల్యే కోరం కనకయ్యకు విన్నవించిన మేకల మల్లిబాబు యాదవ్

కామేపల్లి, జూలై 13 (ప్రభాతవార్త): కామేపల్లి మండలంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు డీసీసీబీ డైరెక్టర్,కామేపల్లి మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు యాదవ్ శనివారం విన్నవించారు.అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ మండలంలో ఇల్లందు ఎమ్మెల్యేగా కోరం కనకయ్య ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి తప్ప గత 5సంవత్సరాల నుండి ఏలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరగలేదని వివరించారు.రెగ్యులర్ ఎంఈవో లేరని, రెగ్యులర్ పశువైద్యులు లేరని వారిని వెంటనే నియమించాలని కోరారు.కామేపల్లిలో బీసీ బాలికల వసతి గృహం నిరుపయోగంగా ఉన్నదని, దానిని ఏదైనా ప్రభుత్వ శాఖకు అప్పగించి పర్నిచర్ సామాగ్రిని కాపాడాలని, ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పరిహారం



అందించాలని, మండల కేంద్రంలో ఒకరే ఆర్ఐ ఉండటం వలన రైతులకు ఇబ్బంది అవుతుందని, మరొక ఆర్ఐని నియమించాలని, కామేపల్లిలోని శాఖ గంథ్రాలయంకు మరమ్మత్తులు చేపట్టాలని, మండలంలో ప్రత్యేక ఎక్సైజ్ స్టేషన్‌ని ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం లింగాలలో అద్దె భవనంలో ఉన్న ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేయాలని, 2018లో ముచ్చర్లలో నిర్మించబడి నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ గృహాలని అర్హులైన పేదలకు కేటాయించాలని కోరారు.సరిగా విధులు నిర్వర్తించని ఉద్యాన, మత్స్య, ఐటీడీఏ తదితర శాఖల ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని, ఖమ్మం నుండి కామేపల్లి మీదుగా ఇల్లందుకు అదే విధంగా ఇల్లందు డిపో నుండి కామేపల్లికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, కామేపల్లి పేరుపై ఖమ్మంలో నిర్వహిస్తున్న బాలికల వసతి గృహాన్ని తిరిగి పునరుద్ధరించాలని, తదితర సమస్యలు ఉండటం వలన రైతులు, విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.అదే విధంగా ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు గతంలో చేపట్టిన విధంగా తిరిగి ఎమ్మెల్యేగా ఎన్నికైన కోరం కనకయ్య చర్యలు చేపట్టాలని మల్లిబాబు యాదవ్ చేసిన విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లుగా మల్లిబాబు యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## కామేపల్లి మండల వ్యాప్తంగా వర్షం... పంటలకు ప్రయోజనంగా వాన





కామేపల్లి, జూలై 13 (ప్రభాతవార్త): కామేపల్లి మండలంలో శుక్రవారం రాత్రి తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షం కురిసింది.సాయంత్రం నుంచే ఆకాశం మేఘావృత్తం కాగా, రాత్రి 7గంటల తర్వాత మొదలైన వర్షం శనివారం ఉదయం వరకు జల్లులు కొనసాగాయి.కాగా ఈ వర్షం రైతులు సాగు చేయనున్న పైర్లకు ప్రయోజనకరంగా ఉన్నాయి.వర్షంతోపత్తి ,వరి పైర్లు కళకళలాడుతున్నాయి.రైతులు,వ్యవసాయ కూలీలు వ్యవసాయ పనులలో బీజీబీజీగా ఉన్నారు.వ్యవసాయ అధికారుల సలహాలు,సూచనలు మేరకు ఎరువులువేస్తూ కలుపు నివారణకు తగు చర్యలు తీసుకుంటున్నారు.

## క్రాస్ రోడ్డులో హ్యాండ్ బోర్‌కు రిపేరు పనులు

కామేపల్లి, జూలై 13 (ప్రభాతవార్త):



కామేపల్లి క్రాస్ రోడ్డులో హ్యాండ్ బోర్‌కు శనివారం మరమ్మత్తులు నిర్వహించారు.బోరు రిపేరుకు గురి కావడంతో పంచాయితీ స్పెషలాఫీసర్ బి.తారాదేవి, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్ సారథ్యంలో బోరు మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ రిపేరు పనులు నిర్వహించారు.దీంతో నీటి సమస్య తొలగిపోయింది.బోరు రిపేరు పనులలో ఆటో యూనియన్ నేతలు మొండ్రు పుల్లయ్య, పెంటయ్య, మురళి, చిప్పలపల్లి పుల్లయ్య, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాష్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

మల్లూర్‌రావు, జూలై 13, (ప్రభాతవార్త) మండలం లోని వల్లెంకుంట గ్రామానికి చెందిన ఐత ప్రకాష్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ లిమిటెడ్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి మొట్టమొదటి సారిగా ˇ భూపాలపల్లికి విచ్చేసిన ప్రకాష్ రెడ్డిని నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల వాసికి రాష్ట్ర స్థాయి పదవిలో అవకాశం కల్పించిన ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఇందారపు చంద్రయ్య, బొబ్బిలి రాజు, ధనపునేని సురేష్ రావు, అర్ని ఉదయ్, s మావురపు వెంకన్న, కన్నూరి అశోక్, గాజు శ్రీనివాస్, దొగ్గేల సంపత్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో మొహరం వేడుకలు



తల్లాడ, జూలై 13, (ప్రభాతవార్త) మొహరం పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ముస్లిం సోదరులు పీర్ల సావిడి వద్ద శనివారం మొహరం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముస్లిం సోదరులు డప్పు వాయిద్యాలు, నృత్యాలు, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పీర్లను తల్లాడ పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో షేక్ కమాల్, షేక్ మెహరాజ్, నాగుల్‌మీరా, నన్నే, బడే, చాంద్‌పాషా, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## గట్టయ్యకు రూ.5వేల ఆర్థిక సహాయం

చిట్యాల, జూలై 13, (ప్రభాతవార్త) మండలకేంద్రానికి చెందిన గీతా కార్మికుడు గుర్రపు గట్టయ్యకు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఛైర్మన్ అయిలి మారుతి ఆర్థిక సహాయాన్ని అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. మండలకేంద్రానికి చెందిన గట్టయ్య తాటిచెట్టు నుండి పడి తీవ్ర గాయాలపాలై మంచానికే పరిమితమైన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఛైర్మన్ అయిలి మారుతి గట్టయ్య పరిస్థితిని తెలుసుకొని రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాబోయిన పోశన్న, మండల ఇంచార్జ్ రాజు నాయక్, కుటుంబ సభ్యులు, గీతా కార్మికులు ఉన్నారు. తమ పరిస్థితిని గ్రహించి ఆర్థిక సహాయాన్ని అందించిన ఫౌండేషన్‌కు గట్టయ్య, అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని గౌడ సంఘం నాయకులు కోరుతున్నారు.

## నేడు సొసైటీ ఛైర్మన్ ఎన్నిక

మల్హర్‌రావు, జూలై 13, (ప్రభాతవార్త) మండలకేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో నేడు(ఆదివారం) నూతన ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహకార అధికారిణి శైలజ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. కార్యవర్గ సభ్యులైన డైరెక్టర్లు ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియకు హాజరు కావాలని గతంలోనే నోటీసులు జారీ చేయడం జరిగిందని వారు తెలిపారు. గతంలో ఛైర్మన్ పదవిలో ఉన్న వ్యక్తిపై అనర్హత వేటుపడడంతో ఖాళీ అయిన ఛైర్మన్ పదవి కోసం నేడు ఎన్నిక జరగనుంది. ఇది ఇలా ఉండగా సంవత్సర కాలంగా అనేక మలుపులు తిరిగిన సొసైటీ రాజకీయం నేడు జరిగే ఎన్నికలో ఛైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే మరి..!

## కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

నేలకొండపల్లి, జూలై 13 (ప్రభాతవార్త): జాతీయ పరీక్షల నిర్వహణ సంస్థ నిర్వహించిన నీట్ పరీక్షల అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ ఓబీసీసెల్ జిల్లా వైస్‌చైర్మన్ బోయిన వేణు డిమాండ్ చేసారు. నీట్ పరీక్షల అక్రమాల వలన విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఆయన చెప్పారు. శనివారం నేలకొండపల్లి నందు విలేకరులతో బోయిన వేణు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను వ్యాపార సంస్థగా మార్చిందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. విద్యార్థుల జీవితాలను ప్రశ్నార్థకంగా చేస్తూ బిజెపి పాలిత రాష్ట్రాలు వ్యవహరిస్తోన్నాయని ఆయన అన్నారు. నీట్ పరీక్షల అవకతవకల పైన సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

## ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సాయికుమార్

కామేపల్లి, జూలై 13 (ప్రభాతవార్త):




కామేపల్లి పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సై బి.సాయికుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఖమ్మం 1టౌన్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడకు రావడం జరిగింది.ఏడాది పాటు ఇక్కడ పనిచేసిన ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ ఆకస్మికంగా బదిలీ కావడంతో ఆయన స్థానంలో సాయికుమార్‌ను నియమించడంతోబాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని అన్నారు.నూతన చట్టాలపై ప్రజలు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.తొలుత సిబ్బంది నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సాయికుమార్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన కామేపల్లి నూతన ఎస్సై

కామేపల్లి, జూలై 13 (ప్రభాతవార్త):



కామేపల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బి.సాయికుమార్ శనివారం సింగరేణి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బి.తిరుపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సీఐకి ఎస్సై పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ఉన్న క్రైమ్ రేట్‌ను సీఐ ఎస్సైకు వివరించారు.అనంతరం ఎస్సైకు సీఐ పలు సూచనలు చేశారు.

## కేటీపిపి 500మెగావాట్ల కేంద్రంలో ప్రారంభమైన ఓవరాలింగ్ పనులు

గణపురం, జూలై 13, (ప్రభాతవార్త) గణపురం మండలంలోని చెల్పూర్ శివారులో గల కాకతీయ థర్మల్ విద్యుత్‌కేంద్రంలో 500మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని జెన్‌కో అధికారుల ఆదేశాల మేరకు నిలిపివేశారు. ప్రతి సంవత్సరం ప్రాజెక్టులో నిర్వహించే ఓవరాలింగ్ పనులను ప్రారంభించాలని పైఅధికారుల నుండి ఆదేశాలు రావడంతో శుక్రవారం మొదటి దశ విద్యుత్ ఉత్పత్తిని అధికారులు నిలిపివేశారు. సుమారు నెలరోజుల పాటు ప్రాజెక్టులోని బాయిలర్, గ్రిడ్ విడిభాగాలు, వాటర్ ప్లాంట్, ప్లాంట్ టర్బన్ తదితర యంత్రాల పనితీరును చక్కదిద్దే పనిలో నిమగ్నమైనట్లు తెలిపారు.




# సింగరేణి ఆస్పత్రి వద్ద బైక్ షెడ్ ఏర్పాటుచేయాలి

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 13 :*
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రి వద్ద బైక్షెడ్ ఏర్పాటుచేయాలని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే నిర్మించి ఉన్న బైక్షెడ్డు అధ్వాన్నంగా తయారైందని, ద్విచక్రవాహనాలు పెట్టేందుకు షెడ్డు సరిపోక సింగరేణి కార్మికులు, వారి కుటుంబసభ్యులు అవస్థలు పడుతున్నారన్నారు. ఆస్పత్రికి వచ్చే



కార్మికులు ఎక్కువశాతం కార్లలోనే వస్తున్నారని, వాటి పార్కింగ్ కోసం ప్రత్యేకషెడ్డు నిర్మాణం లేకపోవడం వలన బైక్షెడ్డునే వినియోగిస్తున్నారని, దీంతో ద్విచక్రవాహనాలను ఆరుబయటనే పార్కింగ్ చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు. అన్నివాహనాలు బయట ఉండడం వలన ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ మరమ్మ త్తులకు గురవుతున్నాయని, సింగరేణి సంస్థ యాజమాన్యం కార్మికుల శ్రేయస్సు, వారి ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని షెడ్డు నిర్మాణ పరిధి పెంచాలని అన్నారు. ఏరియా అధికారులు షెడ్డు నిర్మాణం కోసం శ్రద్ధపెట్టాలని ఆయన కోరారు.

## కాంట్రాక్టు కార్మికులకు రెయిన్కోట్లు ఇవ్వాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు ఐఎఫ్టీయూ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 13 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు రైయిన్కోట్లు ఇవ్వాలని కోరుతూ శనివారం ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యామ్సుందర్ను కలిసి వినతిపత్రం అందజేశారు. సింగరేణి ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు మెడికల్ అటెండెన్స్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ నాయకులు ఎ.మంగీలాల్, గురుమూర్తి, రజబ్అలీ, సాంబయ్య, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి నిత్యావసరాల పంపిణీ

*అశ్వాపురం/మణుగూరు, ప్రభాతవార్త, జులై 13 :*



అశ్వాపురం మండలం జగ్గారం గ్రామంలోని ఆరీఫాఅండ్రోష్నీ వృద్ధాశ్రమానికి దోర్నకల్కు చెందిన బదర్పాషా శనివారం రూ.10వేల విలువగల బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా సింగరేణి సేవాకార్యదర్శి షేక్ షాకీరాబేగం, షేక్ అబ్దుల్రవూఫ్, ఎండీ.షకీల్, అక్బర్, మోతీసల్మా, నస్రీన్, ఎండీ.సాసర్పాషా, సమీలాబేగం, షహనాజ్, మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈపీ ఆపరేటర్ల బీగ్రేడ్ ఖాళీలు భర్తీచేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 13 :*



సింగరేణి సంస్థ కొత్తగూడెం రీజియన్లో ఇల్లందు, మణుగూరు, సత్తుపల్లి, కొత్తగూడెం ఓపెన్కాస్ట్ గనుల్లో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్ల బీగ్రేడ్ ఖాళీలను భర్తీచేయాలని కోరుతూ శనివారం మణుగూరు ఏరియా ఈపీ ఆపరేటర్లు ఎస్వోటూ జీఎం శ్యామ్సుందర్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్ల సంఘం నాయకులు ఎస్డీ.నాసర్పాషా, మామిడి శ్రావణ్, కొండా రవిశంకర్, బి.రాందాస్, శాంతయ్య, ఎల్లయ్య, వెంకటరమణ, రమేష్, ఆశీర్వాదం, నాగరాజు, రాజేష్, ఇసాక్, హతీరామ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల వలలో పడిన యువకుడు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ఒక యువకుడు సైబర్ మోసగాళ్ల వలలో పడి సుమారు రూ.9వేల నగదును పోగొట్టుకున్న సంఘటన శనివారం వెలుగు చూసింది. సైబర్ మోసగాళ్ల లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ఒక యువకుడికి ఫోన్ చేసి రూ.1లక్ష లోన్ ఇస్తామని నమ్మపలికారు. ముందుగా రూ.4,755లు తమకు పంపించాలని డాక్యుమెంట్ ఛార్జీల నిమిత్తం వాటిని ఉపయోగిస్తామని చెప్పగా లక్ష్మీనగరంలోని ఒక నెట్ సెంటర్కు వెళ్ళి అట్టి సొమ్మును పంపించారు. తరువాత సైబర్ నేరగాళ్ళు మరొకసారి పంపించి డాక్యుమెంట్ చార్జీలు సరిపోవడం లేదని, రూ.4421లు పంపాల్సిందిగా అతనని నమ్మపలికారు. దీంతో మరొక వారు చెప్పిన డబ్బులు యువకుడు పంపించాడు. నెట్ సెంటర్ యజమాని అటువంటివి ఏమీ నమ్మవద్దు .. డబ్బులు పోగొట్టుకుంటావని ముందుగా చెప్పినా ఆ యువకుడు వినకుండా డబ్బులను పంపించాడు. మరికొంత సేపటికి మరొక రూ.10వేలను పంపించాలని సైబర్ నేరగాళ్ళు ఫోన్ చేయగా అప్పుడు మోసపోయానని తెలిసి లబోదిబోమంటున్నాడు.

## మంత్రి పొంగులేటిని కలిసిన మొండికుంట కాంగ్రెస్ శ్రేణులు

*అశ్వాపురం,జులై13,ప్రభాతవార్త.*



హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో శనివారం రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ పౌర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మొండికుంట కాంగ్రెస్ శ్రేణులు నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్రెడ్డి మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును ఉమ్మడి ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్యను కలిశారు. మంత్రిని కలిసిన వారిలో మొండికుంట కాంగ్రెస్ నాయకులు సుతారపు రంగయ్య పగిడిపల్లి కుమార్ వున్నారు.

## పవర్స్టార్ పవన్కళ్యాణ్ అభిమానసంఘం నూతన కమిటీలు ఏర్పాటు

**- పినపాక నియోజకవర్గ పవర్స్టార్ అభిమాన సంఘం నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 13 :*
పినపాక నియోజకవర్గంలోని అన్నిమండలాల్లో పవర్స్టార్, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్కళ్యాణ్ అభిమాన సంఘం నూతన కమిటీలు ఏర్పాటుచేసుకొని పూర్తివివరాలతో మణుగూరు పవర్స్టార్ అభిమాన సంఘం కార్యాలయంలో అందజేయాలని ఆసంఘం నాయకులు సురేంద్రపటేల్, అనిల్కుమార్, చరణ్లు తెలిపారు. శనివారం స్థానిక పవర్స్టార్ పవన్కళ్యాణ్ అభిమాన సంఘం కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతి మండలం నుంచి పవర్స్టార్ అభిమాన సంఘం కమిటీని ఏర్పాటుచేసుకొని పేర్లతో పాటు ఫోన్ నెంబర్లను మణుగూరు కార్యాలయానికి పంపాలన్నారు. కులమతాలకు అతీతంగా ఎలాంటి విభేదాలు లేకుండా అందరికీ అవకాశం కల్పించాలన్నారు. అన్నికమిటీలను కలిపి అడహక్ కమిటీ ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో యుగంధర్, ప్రదీప్కుమార్, సాయి, వంశీ, రాజేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## పెంబర్తిలోని ఎంజేపీ హాస్టల్ విషయమై అధికారుల విచారణ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ మండలం పెంబర్తి గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే హాస్టల్లో టీచర్లు, సీనియర్ విద్యార్థులు వేధింపులు భరించలేక అర్ధరాత్రి హాస్టల్ గోడ దూకి పారిపోయి జనగామ పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే హాస్టల్ముందు ఆందోళనకు దిగిన సంఘటనపట్ల శనివారం అధికారులు విచారణ చేపట్టారు. ఎంజేపీటీబీసీడబ్ల్యుఆర్ఎస్ జనగామ(బి) 8,9వ తరగతుల విద్యార్థులను పెంబర్తిలో గల బచ్చన్నపేట బాలుర పాఠశాలలోకి మార్చడం జరిగిందని, కొంతమంది విద్యార్థులు పెంబర్తిలోగల ఎంజేపీ పాఠశాల వాతావరణ పరిస్థితులకు ఇమడలేక ఇక్కడ సీనియర్ విద్యార్థులు, పాఠశాల సిబ్బందిపై ఆరోపణలు చేస్తూ ధర్మకంచ జనగామలో గల పాఠశాలకు వెళ్లి వారి తల్లిదండ్రులతో ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సంఘటనపట్ల జాయింట్ సెక్రటరీ డి.తిరుపతి, ప్రాంతీయ సమన్వయ అధికారి, జిల్లా సమన్వయ అధికారులు మనోహర్రెడ్డి,అనిత విచారణ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులను విచారించగా పాఠశాల ఊరికి దూరంగా ఉండడంతో విద్యార్థులు అసౌకర్యానికి గురయ్యారని, ఇక్కడ ఉండలేక గోడదూకి ఎంజేపీ జనగామ పాఠశాలకు వెళ్లిపోయారన్నారు. ఎంజేపీ బచ్చన్నపేట పాఠశాలలో ఎటువంటి ర్యాగింగ్ జరగలేదని, పాఠశాల సిబ్బంది మీద చేసిన ఆరోపణల దృష్ట్యా విచారణ జరిపి సంబంధిత టీచర్ను, పాఠశాల సిబ్బంది నుంచి తొలగించడం జరిగిందన్నారు. అలాగే విద్యార్థులకు సంబంధించిన అసౌకర్యాలను వారం రోజులలో పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు. దీంతో సంతృప్తి చెందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాలలో కొనసాగించడానికి అంగీకరించినట్లు విచారణ అధికారులు తెలిపారు.

## సైబర్నేరాలపై విద్యార్థులకు అవగాహన

*పాలకుర్తి, జులై 13 ప్రభాతవార్త :*
పాలకుర్తిమండలం గూడూరు గ్రామంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్లో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల గూడూరు గ్రామ విద్యార్థులకు సైబర్క్రైమ్, మత్తుపదార్థాల విషయంలో సరైన అవగాహన కల్పిస్తూ తగిన జాగ్రత్తలు పాటించాల్సిందిగా తెలియచేశారు. అదేవిధంగా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో పండ్లు, పూలమొక్కలు నాటడం జరిగింది. పాలకుర్తి ఎస్ఐ ఎం.లింగారెడ్డి, సిబ్బంది జి.సోమిరెడ్డి,వి.రాజ్కుమార్,బి.భాస్కర్ పాల్గొన్నారు.

